సూర్య
www.suryaa.com
నేటి దినపత్రిక
చిత్తూరు | తిరుపతి
బుధవారం | 27 మార్చి 2024 | పేజీలు 8

# టిడిపి వీడి వైసీపీలోకి డాక్టర్ మస్తాన్ యాదవ్

**వెంకటగిరి నియోజకవర్గంలో టిడిపికి భారీ షాక్.**
**నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి సమక్షంలో మస్తాన్ యాదవును సీఎం జగన్ పార్టీలోకి ఆహ్వానం**
**కష్టపడ్డ వారికి టిడిపిలో గుర్తింపు లేదని మనస్థాపానికి గురైన మస్తాన్ యాదవ్.**


ముఖ్యమంత్రి సమక్షంలో పార్టీలో చేరుతున్న డా.మస్తాన్ యాదవ్

**వెంకటగిరి మేజర్ న్యూస్**
తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ బొలిగల మస్తాన్ యాదవ్ తెలుగుదేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, పార్టీ పదవులకు రాజీనామా చేశారు. తానెందుకు పార్టీ వీడాల్సి వచ్చిందో కారణాలను రాజీనామా లేఖలో వివరించారు. . మస్తాన్ యాదవ్ రాజీనామా తో తెలుగుదేశం పార్టీకి గట్టి షాక్ తగిలింది

మిగతా 2లో

## పెయిడ్ న్యూస్ పై నిశిత పరిశీలన అవసరం

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్**


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్**
సార్వత్రిక ఎన్నికలు 2024 కు సంబంధించి ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యం లో వివిధ ప్రసార మాధ్యమాలలో ప్రసారమయ్యే పెయిడ్ న్యూస్ పై నిశిత పరిశీలన చేయాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయం లోని స్పందన హాల్ నందు ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ లో భాగంగా విధులు నిర్వర్తిస్తున్న అధికారులు సిబ్బంది తో జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ పెయిడ్ న్యూస్ కు సంబంధించి వివిధ ప్రసార మాధ్యమాలలో వస్తున్న వార్తలను పరిశీలించి నమోదు చేయాలని తెలిపారు

మిగతా 7లో

## టీడీపిని వీడి వైసీపీ తీర్థం పుచ్చుకున్న వేనాటి


7లో..
ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న వేనాట



అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే

# మెగా డీఎస్సీ ఫైలుపై సంతకం

ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు..?ఉద్యోగం వచ్చేవరకూ నెలకు రూ.3 వేల భృతి
వైసీపీ మళ్లీ వస్తే మీ సొంత ఆస్తులపైనా హక్కులుండవు
యువశక్తిని నిర్వీర్యం చేసి...సర్వనాశనం చేసిన దుర్మార్గుడు జగన్
యువత జీవితాన్ని చీకటిమయం చేసిన జగన్ ను ఇంటికి పంపాలి
వైసీపీని భూస్థాపితం చేస్తేనే రాష్ట్రానికి భవిష్యత్
ద్రవిడ యూనివర్సిటీని ప్రక్షాళన చేసి అన్ని కోర్సులు అందుబాటులోకి
వాలంటీర్లకు మనం వ్యతిరేకం కాదు...
కుప్పం యువత సమావేశంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు



**కుప్పం, మేజర్ న్యూస్**
యువత ఉత్సాహం చూస్తుంటే నాకు మళ్లీ నా పాతరోజోజులు గుర్తొస్తున్నాయి. విద్యార్థి రాజకీయాల నుండి ప్రజాక్షేత్రంలోకి వచ్చిన నేను మిమ్మల్ని చూసి గర్వపడుతున్నా అని కుప్పం యువత సమావేశంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ యువతను ఎప్పుడు చూసినా నాకు ఉత్సాహం వస్తుంది. నేను ఆధారపడింది యువశక్తిపైనా...పని చేసింది...చేసేది యువత కోసమే. ఎక్కడైతే యువత సమర్థవంతంగా ఉంటుందో అక్కడ విజయం ఉంటుంది. ఏ వ్యక్తి అయినా పుట్టుకతో చిన్న వ్యక్తిగానే పుడతాడు...మహాత్మగాంధీ, అంబేద్కర్, ఎన్టీఆర్ సామాన్య కుటుంబంలో పుట్టిన వారే. నేను కూడా చిన్న రైతు కుటుంబంలో పుట్టాను..నా చిన్నతనంలో లాంతర్లు పెట్టి చదువుకున్నా. ఉక్కు కండరాలు ఉండే యువతను నాకు ఇవ్వండి ప్రపంచాన్ని మారుస్తానని స్వామి వివేకానంద అన్నారు...ఆయన అన్నదాన్ని నేను నిరూపించా..బాగా చదివిస్తే యువత ప్రపంచాన్నే జయిస్తారు. వందల ఎకరాలు, డబ్బులు ఇచ్చినా తెలివిలేని వాడు అయితే పోగొట్టుకుంటాడు

మిగతా 7లో

తాగునీటి సరఫరా, హ్యాండ్ పంప్‌ల మరమ్మత్తుల ఫిర్యాదులను

# 48 గంటల్లో పరిష్కరించాలి


అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్

మున్సిపాలిటీ, మండలాలలో చలివేంద్రాలు ఏర్పాటు
మనుషులకే కాకుండా పశుపక్ష్యాదులకు కూడా త్రాగు నీటిని అందేలా చూడాలి
ప్రతి 15 రోజులకు మున్సిపాలిటీ, మండలాల్లో త్రాగునీటి నిర్వహణ సమావేశం నిర్వహించాలి
ఎండాకాలంలో త్రాగు నీటి ఎద్దడి నివారణకు ప్రణాళికలు సిద్ధం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చర్యలు చేపట్టాలి
తిరుపతి జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ

వివరాలు 3 లో



శ్రీకాళహస్తి నియోజకవర్గం

## అభివృద్ధి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డితోనే సాధ్యం

వివరాలు 8లో



మొదటిపేజీతరువాయి....

## టిడిపి వీడి వైసీపీలోకి డాక్టర్ మస్తాన్ యాదవ్

.పార్టీ కోసం, పార్టీ పటిష్టత కోసం ఎంతో కష్టపడ్డానని రాజీనామా లేఖలో పొందుపరిచారు. మస్తాన్ యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నియోజకవర్గం అంతటా అనేక సేవా కార్యక్రమాలు చేశానని, యువగళం, రా కదలిరా, నిజం గెలవాలి లాంటి కార్యక్రమాలతో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు వచ్చేలా పని చేశానని మస్తాన్ యాదవ్ తెలిపారు. తన పని తీరుని గుర్తించి రాష్ట్ర కార్యదర్శి పదవి ఇచ్చినందుకు చంద్రబాబు నాయుడుకి మస్తాన్ యాదవ్ లేఖ ద్వారా కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలో బిసి సామాజికవర్గ ఓట్లు ఎక్కువగా ఉన్నందున అసెంబ్లీ టికెట్ ఆశించానని, అధిష్టానం తనకు మొండిచేయి చూపించిన కారణంగా పార్టీకి, పదవికి రాజీనామా చేస్తున్నానని రాజీనామా లేఖ ద్వారా తెలిపారు. ఇదిలా ఉండగా మస్తాన్ యాదవ్ సీఎం జగన్ సమక్షం లో క్యాంపు ఆఫీస్ లో వైసీపీ కండువా ఆయన అనుచరులతో కలిసి కప్పుకున్నారు.ఈ కార్యక్రమం లో వెంకటగిరి సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి కూడా ఉన్నారు.వెంకటగిరి లో వైసీపీ గెలుపు కోసం పనిచేయాలని జగన్ తెలిపినట్లుగా సమాచారం.

## రోజుకు పదుల సంఖ్యలో చనిపోతున్న తాబేళ్లు

**వాకాడు, మేజర్‌న్యూస్:**
వాకాడు మండల పరిధిలోని సముద్రంతీరంలో చేపల వేటకు వెళ్ళే మరబోట్ల ఫ్యాన్ రెక్కలు తగిలి అరుదైన అలివ్ రిడ్లీ తాబేళ్లు పదుల సంఖ్యలో మృత్యువాత పడుతున్నాయి. మంగళవారం వాకాడు మండలం నవాబుపేట, పూడిరాయిదొరువు, పూడికుప్పం, వైటుకుప్పం గ్రామాల వద్ద సముద్ర తీరంలో అలివడ్లీ తాబేళ్లు చనిపోయి వాటి కళేబారాలు ఒడ్డుకు చేరాయి. మండలంలోని మత్స్యకారులకు చేపల వేటకు వినియోగించే సాధారణ బోట్లు వలన తాబేళ్ళకు ఎలాంటి ప్రమాదంలేదని స్థానిక మత్స్యకారులు అంటున్నారు.. కాని తమిళనాడు ప్రాంతానికి చెందిన మరబోట్లు తీరం నుంచి 8 నాటికల్ మైళ్ల దూరంలో వేట చేయాల్సి ఉండగా, వారు నిబంధనలకు విరుద్ధంగా తీరానికి దగ్గర్లో వేట చేస్తున్నారు. దీని వలన బిగుడ్లు పెట్టడాని తీరానికి వచ్చే ఆలివ్డ్లీ తాబేళ్లు ఫ్యాన్ రెక్కలు తగిలి అధిక సంఖ్యంలో చనిపోత న్నాయని మత్స్యకారులు చెబుతున్నారు. పర్యావరణ పరిరక్షణతోపాటు సముద్ర జలాలను శుద్ధి చేసి, మానవుని మనగడకు ఆలివడ్లీ తాబేళ్ళు కీలక పాత్ర పోషిస్తున్నాయి. అలాంటి తాబేళ్లు రోజుకు పదుల సంఖ్యలో చనిపోవడం పట్ల పర్యావరణానికి ముప్పు పొంచి ఉందని పలువురు వే ధావులు, తీర ప్రాంత ప్రజలు భయందోళన చెందుతున్నారు.



## నేటి నుంచి ఆరణి ఎన్నికల ప్రచారం ప్రారంభం

**- కూటమినేతలతో ప్రచారం ముమ్మరం**

**- తిరుపతి ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపిస్తారని నమ్మకం నాకుంది...- జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి అరణి స్పష్టం**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఉమ్మడి తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ఎన్నికల ప్రచారం బుధవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు మంగళవారం జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు మాట్లాడారు. బిజెపి, టిడిపి, జనసేన ఉమ్మడి కుటుంబ నేతలతో సమిష్టిగా కలసి తిరుపతిలో ముమ్మర ప్రచారానికి శ్రీకరం చుట్టూనట్లు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఉదయం 9 గంటలకు శ్రీకపిలేశ్వర ఆలయంలో విశేష పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభిస్తామని తెలిపారు. ఈ ప్రచారంలో మూడు పార్టీల ముఖ్య నేతలు, కార్యకర్తలు హాజరవుతార అన్నారు. తిరుపతి ఎమ్మెల్యేగా అఖండ మెజారిటీతో తాను గెలుస్తాననే నమ్మకం ఉందని, ప్రజలు తనకు అండగా నిలుస్తారని తెలిపారు. తిరుపతి జిల్లాపై తనకు పూర్తి అవగాహన ఉందని, సర్పంచ్ నుంచి ఎమ్మెల్యే వరకు వివిధ పదవుల్లో ప్రజా సేవ చేసానన్నారు. ప్రజారాజ్యం, టిడిపి, వైసిపి జిల్లాల అధ్య క్షుడిగా పనిచేసిన అనుభవం ఉందని, క్లాస్ 1 కాంట్రాక్టర్ గా తనకు జిల్లాపై పట్టు ఉందని, నేను తిరుపతి జిల్లా వాసినే తిరుపతిలోనే ఎన్నో ఏళ్ల నుంచి తన సొంత నివాసం ఉందని చెప్పారు. తిరుపతిలో జరిగిన ఐదేళ్ల పాలనలో ఎన్నో అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయని, అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు అండగా నిలబడి న్యాయం చేస్తానని స్పష్టం చేశారు. వైసీపీని ఇంటికి సాగనంపాలంటే అందరం కలిసి పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆరణి శ్రీనివాసులనేనని, టిడిపి నాయకులందరూ ఎన్నికలలో సహకరిస్తారని అచ్చెన్నాయుడు చెప్పారన్నారు. జనసేనలో అందరం కలిసి ఉన్నామని, పార్టీలో వ్యక్తిగత విభేదాలు లేవని స్పష్టం చేశారు. నేడు ప్రచారంలో అన్ని పార్టీల నేతలు పాల్గొంటారన్నారు. పవిత్ర నగరంగా ఉన్న తిరుపతిని ఐదేళ్లలో వైసీపీ నేతలు పవిత్రతను దెబ్బతీశారని విమర్శించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో తిరుపతి ఒకటని, తిరుపతి నగరాన్ని మరింత అభివృద్ధి చేసేలా జనసేన ప్రజలతో కలిసి నడుస్తుందన్నారు. జనసేన ప్రచారం బుధ వారం ఉదయం జీవకోన శ్రీజీవలింగేశ్వర స్వామి ఆలయం దగ్గర నుంచి ప్రచారం ప్రారంభించి క్రాంతి నగర్, సత్యనారాయణపురం, రాఘవేంద్ర నగర్ జీవకోన పరిసర ప్రాంతాల్లో ప్రచారం కొనసాగుతుందని తెలిపారు. జనసేన పార్టీ నగర అధ్యక్షుడు రాజారెడ్డి మాట్లాడుతూ జనసేన తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఆరణి వెంట జనసైనికులు కలిసి వస్తారని స్పష్టం చేశారు. తిరుపతిలో జనసేన అభ్యర్థి గెలుపు ఖాయం, 2024లో ఆరణిని ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించుకుని పవన్ కళ్యాణ్ కు గిఫ్ట్ గా ఇవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

**వైసిపి నుంచి యువతి జనసేనలో చేరిక...**వైసిపి పార్టీ నుంచి తిరుపతి నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల్లోని యువత పెద్ద ఎత్తున జనసేన చేరారు. ఈ మేరకు మంగళవారం జనసేన పార్టీ కార్యాలయంలో వీరికి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ పార్టీ కండువాను వేసి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ యాదవ్, జిల్లా కార్యదర్శి ఆనంద్, బాటసారి, రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన, రాయలసీమ కోఆర్డినేటర్ ఆకుల వనజ, జిల్లా ప్రచారం కమిటీ నాయకులు దినేష్ జైన్, తిరుపతి నగర వార్డ్ అధ్యక్షులు, నగర నాయకులు, జనసైనికులు, వీరా మహిళలు పాల్గొన్నారు.

## రామచంద్ర యాదవ్ ,అతని అనుచరులపై క్రిమినల్ కేసు

**చౌడేపల్లి(మేజర్ న్యూస్)**
మండలం లో మంగళవారం జరిగిన కార్యక్రమం పై భారత చైతన్య యువజన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ మరియు అతని అనుచరులు అయిన నారాయణస్వామి , హరినాతరెడ్డి మరి కొందరితో కలిసి చౌడేపల్లి బస్ స్టాండ్ వద్ద చారాల కు వెళ్ళే రోడ్ లో మీటింగ్ ను జరుపుకునుటకు పుంగనూరు రిటర్నింగ్ అధికారిమధుసూధన్ రెడ్డి వద్ద పర్మిషన్ తీసుకున్నారని అయితే రిటర్నింగ్ పర్మిషన్ ఇచ్చిన విధముగా కాకుండా చౌడేపల్లి బస్టాండ్ కూడలి వద్ద మీటింగ్ జరిపి, రిటర్నింగ్ అధికారి ఉత్తరువులను ఉల్లంఘించారు. అంతేకాక చౌడేపల్లి బస్టాండ్ కూడలి వద్ద మీటింగ్ ఏర్పాటు చేసి, ట్రాఫిక్ కు అంతరాయం కలిగించి, రోడ్ మీద బాణ సంచా ను కాలుస్తూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారు. కావున ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించి నందులకు వారి మీద చౌడేపల్లి పోలీస్ వారు క్రిమినల్ కేసు నమోదు చేయడము జరిగినదని యస్సై తెలిపారు.

## కర్ణాటక అక్రమ మద్యం, కారు స్వాధీనం ఇద్దరు వ్యక్తుల అరెస్టు

**గంగవరం మేజర్ న్యూస్ ...** 22,000 రూపాయల విలువగల 7 కేసులు కర్ణాటక మద్యం మరియు మూడు లక్షల రూపాయల కారును స్వాధీనం చేసుకున్నట్లు గంగవరం అర్బన్ సీఐ టి.చిన్న గోవిందు పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరముల మేరకు చిత్తూరు జిల్లా ఎస్పీ జాషువా ఐపిఎస్ ఆదేశాలతో అసాంఘిక కార్యక్రమాలు, అక్రమ మద్యం అరికట్టాలని వాటిపై ఉక్కు పాదం మోపాలని ఇచ్చిన ఆదేశాల తో పలమనేరు డి ఎస్పీ మహేశ్వర రెడ్డి సూచనల మేరకు గంగవరం యూపి ఎస్ సీఐ చిన్న గోవిందు మరియు సిబ్బంది కలిసి మంగళవారం ఉదయం తెల్ల వారుజామున గంద్రజుపల్లి బార్డర్ చెక్ పోస్ట్ నందు చౌడేపల్లి ఎస్ ఐ ప్రతాప్ రెడ్డి మరియూ సిబ్బంది సహితంగా వాహనాలు తనిఖీ చేయుచుండగా కర్ణాటక రాష్ట్రం బెంగుళూర్ వైపు నుండీ గంగవరం వైపు కు వస్తున్న రెనాల్ట్ క్విడ్ కారు ఆపకుండా వెళ్ళగా ఎస్ఐ ప్రతాప్ రెడ్డి చాక చక్యం గా పట్టుకొని తనిఖీ చేయగా అందులో 22,225 రూపాయల విలువ గల 180 ఎమ్ ఎల్ 352 కర్ణాటక టెట్రప్యాకెట్లు (63 లీటర్లు). ఉండినవి. వాటికి ఎటువంటి పర్మిషన్, బిల్లులు లేనందున వాటిని స్వాదీనం చేసుకొని మరియూ అక్రమ మద్యం రవాణా కు ఉపయోగించిన 3 లక్ష్యల రూపాయల విలువ చేసే కారు స్వాదీనం చేసుకొని రవాణా చేయుచున్న పూతల పట్టు కు చెందినా పృథ్వీ,. విజయ్ లను అరెస్టు చేసి సీఐ టి.చిన్నగోవిందు కేసు నమోదు చేసే దర్యాప్తు చేసి ముద్దాయిల ను రిమాండ్ చేసినారు . వారికి జె ఎఫ్ సి ఎమ్ పలమనేరు జడ్జి 15 రోజుల రిమాండ్ విధించారు. కర్ణాటక మద్యం ను చాక చక్యం గా పట్టుకున్న చౌడేపల్లి ఎస్ ఐ ప్రతాప్ రెడ్డి నీ పలమనేరు డి ఎస్పీ మహేశ్వర రెడ్డి మరియు చిత్తూరు జిల్లా ఎస్పీ అభినందించారు.

## ఆస్తి పన్నుపై "వడ్డీ మాఫీ" ఇక ఐదు రోజులే

**నగర పాలక సంస్థ కమీషనర్ అరుణ**



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:**2023 -24 ఆర్థిక సంవత్స రానికి సంబంధించి ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులపై వడ్డీ మాఫీ గ డువు ఇక ఐదు రోజులే మిగిలి ఉందని, ఈ అవకాశాన్ని పన్ను చెల్లింపుదారులు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ డా. జె అరుణ కోరారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి, ఖాళీ స్థలాల పన్ను బకాయిల మొత్తాన్ని ఒకేసారి చెల్లించిన వారికి వడ్డీ మాఫీ ఉంటుందన్నారు. బకాయిల మొత్తాన్ని ఈనెలా ఖరు మార్చి 31 తేదీలోగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. వడ్డీ మాఫీ అవకాశాన్ని పొందడానికి ఇక కేవలం ఐదు రోజులు మాత్ర మే మిగిలి ఉందని పన్ను చెల్లింపుదారులు వారి పన్ను బకాయి లను ఏక మొత్తంగా చెల్లించి వడ్డీ మాఫీ పొందాలన్నారు. సెలవు రోజుల్లోనూ నగరపాలక కార్యాలయంలోని పురసేవ కేంద్రం పని చేస్తుందని, వార్డు సచివాలయాల్లోనూ పన్నులను చెల్లించవచ్చని కమిషనర్ తెలిపారు.

## ఏటీఎంలలో నగదు కాజేసే వ్యక్తి అరెస్టు

**4 లక్షలు రికవరీ చేసిన ఈస్ట్ పోలీసులు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:**తిరుపతి పరిధిలో ఏటీఎంల వద్ద ఏటీఎం కార్డులు మార్పుచేసి వాటి నుంచి నగదు కాజేసే వ్యక్తిని మంగళవారం ఈస్ట్ పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై లావణ్య తెలిపిన సమాచారం మేరకు వివరాల ఇలా ఉన్నాయి లీలామహల్ సర్కిల్ సమీపంలోని ఓ ఏటీఎం లో జయంతి అనే వృద్ధురాలు వద్ద ఏటీఎం కార్డు మార్పు చేసి పలు విడతల్లో నగదును కాజేశాడు. ఆలస్యంగా విషయం తెలుసుకున్న మహిళ ఈనెల 19వ తేదీన ఈస్ట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు సీసీ ఫుటేజ్ ద్వారా నిందితున్ని పోలీసులు గుర్తించారు. మంగళవారం లీలామహల్ సెంటర్ వద్ద నిందితులను అరెస్టు చేసి అతను నుంచి 4 లక్షల రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఏర్పేడు మండలం కందాడ గ్రామానికి చెందిన ముని సుబ్రహ్మణ్యం(38)గా పోలీసులు గుర్తించారు. ఏటీఎం మిషన్ల తత్చరిస్తూ నగదు డ్రాచేయడం తెలియని వ్యక్తుల వద్ద డ్రా చేసి నగదు ఇస్తూ ఏటీఎంలు మార్పిడి చేసి దోచుకోవడమే అతడి వృత్తిగా ఎంచుకున్నాడు. ఇతను పై పుత్తూరు, శ్రీకాళహస్తి వన్ టౌన్, వడమాలపేట, గాజులమండ్యం, పోలీస్ స్టేషన్లలో ఉన్నాయని తెలిపారు. ఏటీఎంలలో నగదు కాల్ చేస్తే నిందితుడు మునిసుబ్రహ్మణ్యం ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఎస్సై లావణ్య తెలిపారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

శాంతిపురం, మేజర్‌న్యూస్:ఓటు విలువ తెలిసినవారు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటారని అది సమాజాభివృద్ధికి దోహద పడుతుందంటూ శాంతిపురం మండల కేంద్రంలో వెలుగు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఓటరు చైతన్యం పై ర్యాలీ నిర్వహించారు. వెలుగు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఓటర్ ర్యాలీ ద్వారా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన వారు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ నినాదాలు చేశారు. మనం వేసే ఓటు సమాజాభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని ఓటు యొక్క విలువను దాని బలాన్ని ప్రతి ఒక్కరు గ్రహించి" ఓటును" గెలిపించాలని కోరారు. ప్రపంచంలో ప్రతి దేశం అభివృద్ధి వైపు పరుగులు పెట్టాలంటే ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవాలంటే ఓటు అనే ఆయుధాన్ని అందుకు ఉపయోగించనున్నట్లు తెలిపారు. ఈ ఆయుధమే ప్రతి ఒక్కరిని చైతన్య వంతులుగా చేస్తూ ఆర్థిక సామాజిక రాజకీయ పరంగా అవకాశాలు కల్పిస్తుందన్నారు. కేవలం ఒకటే కదా అని మనం ఇంట్లో కూర్చుంటే రేపు మనకు అభివృద్ధి పరంగా అందే సంక్షేమ పథకాలు మన దాకా చేరవని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యానికి ఇరుసు లాంటి ఓటును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలంటూ స్పష్టం చేశారు వెలుగు ప్రాజెక్టు సిబ్బంది ఏసి చంద్రశేఖర్ ఏపీఎం గ్రీటా, లావణ్య , పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా, హ్యాండ్ పంప్‌ల మరమ్మత్తుల ఫిర్యాదులను

# 48 గంటల్లో పరిష్కరించాలి



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఎండా కాలంలో త్రాగు నీటి ఎద్దడి నివారణకు ప్రణాళికలు సిద్ధం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చర్యలు చేపట్టాలి అని, కమాండ్ కంట్రోల్ రూం కు ఫిర్యాదు అందిన త్రాగునీటి సరఫరా స్కీమ్ ల మరమ్మత్తు 48 గంటల్లో, హ్యాండ్ పంప్ ల మరమ్మత్తులు 24 గంటల్లో పరిష్కరించాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి త్రాగు నీటి పై సమీక్ష నిర్వహించాలని, ఉపాధి హామీ పథకం పనుల్లో ఎస్సీ ఎస్టీ కుటుంబాల కవరేజీ పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎండాకాలంలో త్రాగు నీటి ఎద్దడి నివారణకు ప్రణాళికలు, ఉపాధి హామీ పథకం కార్యక్రమం ద్వారా కూలీలకు ఉపాధి పని దినాలు కల్పించడం వంటి పలు అంశాలపై కలెక్టర్ సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో త్రాగు నీటి ఎద్దడి నివారణ కొరకు కంటింజెంట్ ప్రణాళికలు సిద్ధం చేయాలని, బోర్ల ఫ్లషింగ్, డీపెనింగ్ కొరకు 15 వ ఆర్థిక సంఘం నిధులు వాడుకోవాలి అని తెలిపారు. నీటి సరఫరా సమస్యలపై జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయనున్నామని, నీటి సరఫరా స్కీమ్ ల మరమ్మత్తు ఫిర్యాదులు 48 గంటల్లో, హ్యాండ్ పంప్ ల మరమ్మత్తుల ఫిర్యాదులు 24 గంటల్లో పరిష్కరించాల్సి ఉంటుందని తెలిపారు. ఎండల తీవ్రత నేపథ్యంలో మున్సిపాలిటీ, మండలాలలోని పబ్లిక్ ప్లేస్ లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి మనుషులకే కాకుండా, పశుపక్ష్యాదులకు కూడా నీటిని అందేలా ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే మనం ప్రతి ఒక్కరూ మన ఇంటి బయట ఒక పాత్రలో నీరు పెట్టడం ద్వారా పక్షులు దాహాన్ని తీర్చిన వారు అయితామని అన్నారు. నీటిని పొదుపు చేయాలి అనే నినాదంతో ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి 15 రోజులకు ఒకసారి మున్సిపాలిటీ, మండలాల్లో త్రాగునీటి నిర్వహణపై తాసిల్దార్లు, ఎంపిడిఓ, డి.ఈ/ఏ.ఈ ఆర్డబ్ల్యూఎస్ – కన్వీనర్, ఎలక్ట్రిసిటీ అధికారులు కలిసి సమావేశం నిర్వహించాలనీ సూచించారు. అలాగే జిల్లా కేంద్రంలో కూడా సమన్వయ సమావేశం నిర్వహణ ఉంటుందని తెలిపారు. ఈ భూమి మీద ప్రతి ప్రాణి చాలా విలువైనదే అని అన్నారు. పట్టణాలలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లు పూర్తిగా నింపేలా, మల్టీ విలేజ్, హ్యాబిటేషన్ డిస్ట్రిబ్యూషన్ సిపిడబ్ల్యూ స్కీమ్స్ ను నింపాలని, అలాగే జూన్ 31 వరకు చేపట్టాల్సిన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నందు కూలీలకు వంద రోజులు పని దినాలు కల్పిం చాలని, సరాసరి వేతనం మెరుగ్గా అందేలా, ఎస్సి,ఎస్టీ హ్యాబిటేషన్ లపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రణాళికా బద్ధంగా అర్హులైన అందరూ కవర్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందులో చంద్రగిరి, తొట్టంబేడు, వాకాడు, శ్రీకాళహస్తి, తిరుపతి రూరల్, వరదయ్య పాలెం, చిన్న గొట్టిగల్లు తదితర ప్రాంతాలు ఎస్సీ, ఎస్టీ కుటుంబాల కవరేజిపై దృష్టి పెట్టి పురోగతి సాధించాలని ఆదేశించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ బిల్లులను రేపు మధ్యాహ్నం లోపు పెండింగ్ లేకుండా అప్లోడ్ చేయాలని ఆదేశం చా రు. పోలింగ్ కేంద్రాల్లో పంచాయితీ రాజ్ శాఖ వారు ర్యాంపులు ఏర్పాటు, మరుగుదొడ్లు, పవర్ సప్లై బోర్డులు ఏర్పాటు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పీడబ్ల్యూడి ఓటర్ ల కొరకు ఒక వీల్ చైర్ తప్పక ఉండాలని అన్నారు. విసి హాజరు కాని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు షోకాజ్ నోటీసులు ఇ వ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా త్రాగునీటి సరఫరా అధికారి విజయ్ కుమార్, పథక సంచాలకులు, డ్వామా శ్రీనివాస రావు, జిల్లా పంచాయితీ రాజ్ ఇంజనీ రింగ్ అధికారి శంకర నారాయణ తదితరులు పాల్గొ న్నారు.

## "సి-విజిల్"లో ఫిర్యాదుపై ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ విచారణ



ఫిర్యాదును విచారిస్తున్న కమిషనర్ డా.జె.అరుణ

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళికి సంబంధించి "సి విజిల్" ద్వారా అందిన ఫిర్యాదుపై ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. మంగళవారం ఎస్బిఐ కాలనీ మొదటి వీధిలో తెలుగు దేశం పార్టీ నాయకులు డి. ప్రసాద్ రావు కార్యాలయం వద్ద అనుమతులు లేకుండా హోర్డింగ్స్ పెట్టారని సి-విజల్ యాప్ ద్వారా ఫిర్యాదు అందింది. ఈ ఫిర్యాదుపై ఎంసిసీ, ఎఫ్ఎస్టీ అధికారులతో కలిసి ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ తనిఖీలు చేశారు. కార్యాలయం వద్ద హోర్డింగ్స్, వాహనాలు, సౌండ్ సిస్టమ్‌కు సంబంధించి తీసుకున్న అనుమతులను పరిశీలించారు. అన్నింటికీ సరైన అనుమతులు తీసుకున్నట్లు గుర్తించి, రిటర్నింగ్ అధికారికి నివేదిక అందించారు. సి విజిల్ యాప్ ద్వారా నగరపాలక పరిధిలో ఇప్పటివరకు 19 ఫిర్యాదులు అందాయని ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ తెలిపారు. అందిన ఫిర్యాదులను ఎంసీసీ, ఎఫ్ఎస్టీ బృందాలు 30 నిమిషాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకొని, రిటర్నింగ్ అధికారికి నివేదికలు అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంసీసీ, ఎఫ్ఎస్టీ అధికారులు రామకృష్ణుడు, గోపి, గోపాలకృష్ణ వర్మ, పోలిసులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలో రూ 2లక్షల నగదు స్వాధీనం



వివరాలను వెల్లడిస్తున్న ఎస్సై శ్రీనివాస్‌రావు

**గుడిపాల ,మేజర్ న్యూస్.** గుడిపాల మండల కేంద్రంలో గొల్లమడుగు తనఖీకేంద్రంలో ఎస్సై శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో వాహనాలనుతనఖీ నిర్వహిస్తుండగా తమిళనాడు రాష్ట్రానికి చెందిన వేలూరు నుండి నెల్లూరు వెళ్తున్న చేపల వాహనంలో సరైన ఆధారాలు లేక2,01,280. నగదును గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీనివా స రావు తెలిపారు .ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల భాగంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందువలన సరైన ఆధారాలు లేకుండా నగదు ,బంగారం, వెండి, వస్తువులను తరలిస్తే అటువంటి వాటిని సీజ్ చేస్తామని ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు. ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ జయరామ్, పోలీస్ సిబ్బంది, మరియు ఎన్నికల తనఖీబృందం గణపతి పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

జాయింట్ కలెక్టర్ మరియు ఆర్ ఓ.పి.శ్రీనివాసులు.



అధికారులకు సూచనలు ఇస్తున్న జేసీ

**గుడిపాల, మేజర్ న్యూస్.** గుడిపాల మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాల లో అన్ని రకాల మౌళి సదుపాయాలు కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు 172 చిత్తూరు నియోజకవర్గం రిటన్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల 2024 లో బాగంగా మంగళవారం 172 చిత్తూరు నియోజకవర్గం పరిధిలోని గుడిపాల మండలం లో పలు పోలింగ్ కేంద్రాలు మరియు రాష్ట్ర సరిహద్దు వద్ద ఏర్పాటు చేసిన చెక్క పోస్టును గుడిపాల మండల తహాశీల్దార్ మరియు ఏ ఆర్ ఓ, విజయలక్ష్మి ఎంపీడీవో రాజాశేఖర్ రెడ్డి లతో కలసి రిటన్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు పరిశీలించారు. గుడిపాల మండల పరిధిలో ఉన్న 45 పోలింగ్ కేంద్రాలలో అన్ని రకాలమౌళికసదుపాయాలు ఉం డేలా చర్యలు తీసుకోవాలని తహాశీల్దార్ఆ దేశించా రు. అనంతరంమండి కృష్ణ పురం, మరకాలకుప్పం, బొమ్మసముద్రం, నంగమంగళం, బొమ్మసముద్రం,గట్రాళ్ల మిట్టా,డి. బి. పల్లి,కుప్పయ్యగాని పల్లి,196– తిమ్మయ్య పల్లి,197– రామాపురం గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రలోలైటింగ్స్,ఫర్నిచర్స్,త్రాగునీరు, నెట్ వర్క్,వీల్ చైర్స్ వంటి సౌకర్యాలు కల్పించాలని తహాశీల్దార్ ను ఆదేశించారు. ఇంకా పోలింగ్ కేంద్రాల లో ఏమైనా చిన్న చిన్న మరమ్మతులు ఉంటే వెంటనే పూర్తి చేయించాల న్నారు. ముత్తరాసి కుప్పం నందు ఏర్పాటు చేసి సరిహద్దు చెక్కపోస్టును పరిశీలించారు,చెక్ పోస్టు వద్ద 24 గంటలు ప్రతి వాహన్నాని క్షుణంగా పరిశీలించాల న్నారు. వాహనాలు తనిఖీ చేసి సమయం లో తప్పని సరిగా వీడియో కవరేజ్ చేయాలని,డబ్బు,మద్యంఇతర ఆర్టికల్స్ సీజ్ చేసిన వెంటనే సంబందితా పోలీస్ స్టేషన్ లో అందజేసి, వాహనదారులకు రసీదు ఇవ్వాలని సంబందితా నోడల్ ఆఫీసర్ ను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ మరియు ఆర్ ఓ వెంట సెక్టోరియల్ అధికారులు, రూట్ ఆఫీసుర్లు, పంచాయతీ సెక్రటరీ లు,బి యల్ ఓ లు తదితరులు ఉన్నారు.

## అచ్చంనాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొట్టే హేమంత్ రాయల్



అచ్చెంనాయుడును సన్మానిస్తున్న కోట్టే హేమంత్ రాయల్ తదితరులు

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చం నాయుడు పుట్టినరోజు సందర్భంగా శ్రీవారి దర్శనానికి విచ్చేసిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సుగుణమ్మ ఆధ్వర్యంలో మంగళవారం టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్‌దుస్సాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం (మేజర్‌న్యూస్) :** కార్వేటి నగరం వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళ వారం ఉదయం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద పొంగలు పెట్టి నైవేద్యం సమర్పించారు, ఆలయం వద్ద రాహు కా లం పూజలు దీపారాధన కుంకుమార్చనలు నిర్వహిం చారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసా దా లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అ ధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న వైసిపి అభ్యర్థి సునీల్ కుమార్



ప్రచారం నిర్వహిస్తున్న వైసీపీ అభ్యర్థి సునీల్‌కుమార్

**బంగారుపాల్యం మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ ప్రచారంలో దూసుకుపోతున్నారు మంగళవారం మండల పరిధిలోని గుండ్ల కట్టమంచి,నల్లసిద్దనపల్లి గ్రామాలలో గడపగడపకు తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా నేను పోటీ చేస్తున్నానని నన్ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్రరెడ్డి, రాష్ట్ర పాలయకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్ రాజా, ఎంపీపీ అమరావతి,వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి,రైతు విభాగ నాయకుడు ప్రవీణ్ రెడ్డి,బీసీ నాయకులు దొరస్వామి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు,చిత్తూరు జిల్లా యువత ఉపాధ్యక్షులు మహేంద్ర, సర్పంచ్ శ్రీనివాసులు,చంద్రారెడ్డి,మొగిలి రెడ్డి జయదేవరెడ్డి, హరి మొగిలి ఈశ్వర్.ప్రభాకర్ రెడ్డి,సురేష్ నాగార్జున,నాగరాజు,కార్తీక్,హరి, రామ్మూర్తి నాయకులు మునిరాజ్, మొగిలి యూత్ గజేంద్ర ముబారక్ రఘు పతి రాజ్.అరుణ మల్ రెడ్డి పసల భరత్ రెడ్డి పాలాచి రెడ్డి కమలాపతి రెడ్డి అశోక్ రెడ్డి త్యాగరాజుల రెడ్డి తదతరులు పాల్గోన్నారు.

## ఎన్నికల నియమాలను ఉల్లంఘించిన వైసిపి

**రేణిగుంట మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సిపి ఎన్నికల ప్రచార సామాగ్రి, లారీనీ ,స్వాధీనం చేసుకున్న ఎన్నికల ఫ్లోయింగ్ స్కోడ్ అధికారులు. రేణిగుంట ప్రైవేట్ గిడ్డంగి వద్ద వైసిపి ఎన్నికల ప్రచార సామాగ్రి ఉంచారని అధికారులకు రాబడిన సంవత్సరం మేరకు మంగళవారం మధ్యాహ్నం ఎన్నికల ఫ్లోయింగ్ స్కోడ్ అధికారి స్థానిక పోలీసులు సహాయంతో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో వైఎస్ఆర్సిపి ప్రచారానికి సంబంధించిన క్యాప్ లు, బనియన్ లు పలు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు గుర్తించడం లారీ డ్రైవర్ పరారీ అయ్యారు. అనంతరం అధికారులు ప్రచార సామాగ్రిని స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు.



బ్యాగులను ఏర్పాటు చేసిన వైసీపీ నాయకులు

# వైసీపీ దిగిపోతేనే ప్రజలు సుఖంగా ఉంటారు : టీడీపీ అధినేత చంద్రబాబు

**పార్టీలో చేరిన వైసీపీ నేతలు, కార్యకర్తలకు చంద్రబాబు ఆహ్వానం...కుప్పంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన చంద్రబాబు.**






కుప్పం, మేజర్ న్యూస్: చంద్రబాబు నాయుడు సమక్షంలో నియోజకవర్గానికి చెందిన వైసీపీ నేతలు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. శాంతిపురం, రామకుప్పం, కుప్పం మండలాల నుండి పెద్ద ఎత్తున పార్టీలో చేరారు. కేవీఆర్ కల్యాణ మండపంలో మంగళవారం వీరంతా చేరగా కండువా కప్పి చంద్రబాబు ఆహ్వానించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు 'మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ప్రజలు గెలిస్తే రాష్ట్రం నిలుస్తుంది. వైసీపీకి ఓటు వేస్తే ఏమవుతుందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. వైసీపీ దిగిపోతేనే ప్రజల సుఖంగా ఉంటారు. వైసీపీ ఓడిపోవడం ఖాయం. మీ అభివృద్ధి సంక్షేమాన్ని రాజకయాలే నిర్ణయిస్తాయి...దానికి తగ్గ నాయకులను ఎన్నుకుంటేనే భవిష్యత్తు ఉంటుంది. ఒక్క ఛాన్స్ తో జగన్ ప్రజలకు మరణ శాసనం రాశారు.' అని అన్నారు. చేరిన వారిలో పీఈఎస్ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ ఆశాలత, రిటైర్డ్ సీఐ రాజేంద్ర, శాంతిపురం నాయకులు ప్రకాష్ స్వామి, జరుగు ఎంపీటీసీ అభ్యర్థి జనార్ధన్, హేమాద్రి, కొత్తపేట వాసు, కొత్తపేట్ నాగరాజు, డా. సోహైల్, సవిత, మానవ హక్కుల సంఘం నాయకులు జలపతి, భాస్కర్, దుబాయ్ గౌడ్, తదితరులు ఉన్నారు. **కుప్పంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన చంద్రబాబు:** కుప్పంలోని బాబు నగర్ లో బాబు ష్యూరిటీ–భవిష్యత్తు గ్యారంటీ ప్రచారంలో భాగంగా మంగళవారం చంద్రబాబు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ ప్రభుత్వం వచ్చాక అమలు చేయబోయే సూపర్-6 పథకాలను గురించి మహిళలకు వివరించారు. ఈ ప్రభుత్వంలో తాము పడుతున్న ఇబ్బందుల గురించి చంద్రబాబు వద్ద మహిళలు ఏకరవుపెట్టారు. ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. టీడీపీకి అనుకూలమన్న ఉద్దేశ్యంతో తమ పెన్షన్లు తొలగించారని వృద్ధులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంరద్భంగా చంద్రబాబు మాట్లాడుతూ...తమ ప్రభుత్వం వస్తే అన్ని సమస్యలకు పరిష్కారం ఉంటుందని, రెండు నెలలు ఓపిక పట్టాలని సూచించారు. అకారణంగా లబ్ధిదారులకు ఈ ప్రభుత్వం నిలపేసిన సంక్షేమ పథకాలను తిరిగి అందిస్తామని భరోసా ఇచ్చారు.

## సోమిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పేట నేతలు



సోమిరెడ్డికి పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

**నాయుడుపేట (మేజర్ న్యూస్):** మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆయన నివాసం నందు నాయుడుపేట కు చెందిన పలువురు నాయకులు కలిసి ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు దేశం పార్టీ యువ నాయకుడు గూడూరు సుధీర్ రెడ్డి, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుదీర్, నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ కాలేషా భాయ్, తెలుగు యువత నాయకులు చెన్నారెడ్డి సుబ్బారెడ్డి, తులసిరామ్ మొదలగువారు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి శుభాకాం క్షలు తెలియజేస్తూ రాబోవు ఎన్నికలలో ఆయన అఖండ మెజార్టీతో విజయం సాధించి మంత్రివర్గంలో స్థానం సంపాదించాలని కోరుకున్నారు. గత ఐదు సంవత్సరములుగా ఉమ్మడి నెల్లూరు జిల్లా లో తెలుగుదేశం పార్టీకి పెద్దదిక్కుగా వ్యవహరిస్తూ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజల దృష్టికి తీసుకువెళుతూ అంకుటిత దీక్షతో పోరాటం చేస్తున్న సోమిరెడ్డి ని వారు అభినందించారు.

## స్పందనకు నూతన భవనం

**జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్**



భవనాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్న్యూస్:** జిల్లా కేంద్రం లోని స్థానిక కలెక్టరేట్ నందు స్పందన కార్యక్రమం కోసం ఆధునాతనంగా నిర్మించిన హాల్ లో మౌలిక వసతుల కల్పనను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నూతన స్పందన హాల్ ను పరిశీలించి మౌలిక సదుపాయాలు, ఇతరత్రా ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేసి భవనాన్ని త్వరగా వాడుకలోకి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. స్పందన హాల్ నందు ఫర్నిచర్, పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టమ్, పెయింటింగ్ ఇతర పనులు, వసతుల ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, డిఆర్ఓ బీపుల్లయ్యా, పిఆర్ఎస్ఇ చంద్రశేఖర్రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## సివిజిల్ యాప్ ద్వారా 19 ఫిర్యాదులు

**ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ విచారణ**

**చిత్తూరు కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళికి సంబంధించి "సి విజిల్" ద్వారా నగర పరిధిలో ఇప్పటివరకు 19 పిర్యాదులు అందాయని ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. ఇందులో భాగంగానే మంగళవారం ఎస్బిఐ కాలనీ మొదటి వీధిలో తెలుగు దేశం పార్టీ నాయకులు డి. ప్రసాద్ రావు కార్యాలయం వద్ద అనుమతులు లేకుండా హోర్డింగ్స్ పెట్టారని సి-విజల్ యాప్ ద్వారా ఫిర్యాదు అందింది. ఈ ఫిర్యాదుపై ఎంసీసీ, ఎఫ్ఎస్టీ అధికారులతో కలిసి ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ తనిఖీలు చేశారు. కార్యాలయం వద్ద హోర్డింగ్స్, వాహనాలు, సౌండ్ సిస్టమ్ కు సంబంధించి తీసుకున్న అనుమతులను పరిశీలించారు. అన్నింటికీ సరైన అనుమతులు తీసుకున్నట్లు గుర్తించి, రిటర్నింగ్ అధికారికి నివేదిక అందించారు. ఎంసీసీ, ఎఫ్ఎస్టీ బృందాలు 30 నిమిషాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకొని, రిటర్నింగ్ అధికారికి నివేదికలు అందిస్తున్నట్లు చెప్పారు.

## పగడ్బంధీగా ఎన్నికల నియమావళి అమలు.. కమిషనర్ డా.జె.అరుణ



అధికారులకు సూచనలు ఇస్తున్న కమిషనర్

**చిత్తూరు సిటీ, మేజర్న్యూస్:** నగరపాలక పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియమాలని పకడ్బందీగా అమలు చేయాలని ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ ఎన్నికల బృందాలను ఆదేశించారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో నగరంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలుపై ఎంసీసీ, ఎఫ్ఎస్టీ, వీఎస్టీ, లా అండ్ ఆర్డర్, స్వీప్ బృందాలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ మాట్లాడుతూ... నగరంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు తీరుపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. రాజకీయ పార్టీలు ఏర్పాటు చేసే బ్యానర్లు, జెండాలు, పోస్టర్లను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. ఎన్నికలకు సంబంధించి ఏ కార్యక్రమం అయినా రిటర్నింగ్ అధికారి వద్ద నుండి అనుమతులు తీసుకోవాలన్నారు. రాజకీయ పార్టీల కార్యక్రమాలకు సంబంధించి అనుమతులను తనిఖీ చేయాలన్నారు. అన్ని ఎన్నికల బృందాలు రోజువారి నివేదికలను సకాలంలో, సక్రమంగా సమర్పించాలన్నారు. స్వీప్ కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని, 18 సంవత్సరాలు పూర్తయిన వారు ఓటరుగా నమోదు, ఓటు హక్కు సద్వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఏసీపీ రామకృష్ణుడు, సీఎంఎం గోపి, ఆర్వో గోపాలకృష్ణ వర్మ, మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి, స్వీప్ నోడల్ అధికారి చిన్నయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### అంతర్జాతీయ సెజ్ పాలసీ ఫోరమ్‌లో

## శ్రీసిటీ ఆర్థిక పరివర్తన నమూనాపై వివరణ

**శ్రీసిటీ,మేజర్ న్యూస్.**

సెజ్ లు,ఎగుమతుల ప్రోత్సా హక మండలి(ఇపక్స్)తో కలసి సెజ్ లపై పరిశోధనలు చేసే అంతర్జాతీయ విద్యా సంస్థల వేదిక మంగళవారం న్యూఢిల్లీలో 'సెజ్ పాలసీలపై అంతర్జాతీయ దృక్పథం' అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి ంది . సెజ్ ల ప్రధాన సమస్యలపై అవగాహన కలిగిన నిపు ణులు,విధాన రూపకర్తలు,అధికారులు, విద్యావేత్తలు ,పారిశ్రామికవేత్తలు ఇందులో పాల్గొన్నారు.ఇందులో శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ మరియు నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సె జ్‌లు మరియు ఇండస్ట్రియల్ పార్క్స (నిసీసిప్)ఛైర్మన్ డా క్టర్ రవీంద్ర సన్నారెడ్డి పాల్గొని, 'సెజ్ ల దృక్పథం ,మౌళిక సదుపాయాల వృద్ధి' అనే అంశంపై జరిగిన చర్చా కార్యక్రమంలో తన లోతైన విశ్లేషణలను తెలియ చేశారు.శ్రీసిటీ అభివృద్ధి గురించి వివరణ ఇస్తూ, ఒ కప్పటి 'వెనుకబడిన' ప్రాంతం నేడు అభివృద్ధి చెందు తు న్న ఆర్థిక కేంద్రంగా ఎలా రూపాంతరం చెందిందో వివరించారు.29 దేశాల నుంచి పెట్టుబడులను ఆ కర్షిస్తూ 220 పరిశ్రమలకు నిలయంగా,భారతదేశంలో ప్రముఖ తయారీ గమ్యస్థానంగా శ్రీసిటీ పాత్రను వివరిం చారు.శ్రీసిటీ ఏకీకృత విధానాన్ని వివరిస్తూ, సెజ్, డొమెస్టిక్ టారిఫ్ జోన్, ఫ్రీ ట్రేడ్ వేర్‌హౌసింగ్ జోన్, ఎ లక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్‌లతో కూడిన సమగ్ర పర్యావరణ వ్యవస్థను నెలకొల్పి,నూతన ఆవిష్కరణలు మరియు ఉత్పాదకతను ప్రోత్సహిస్తున్నామని అంటూ డాక్టర్ సన్నారెడ్డి పేర్కొన్నారు.సుస్థిరత,ఆధునిక సౌకర్యాలు,అద్భుత సామాజిక మౌళిక సదుపాయాల ఏర్పాటుకు శ్రీసిటీ కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. ప్రణాళిక యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ,చిత్తశుద్ధితో కూడిన స్మార్ట్ ప్లానింగ్ ద్వారా ఒక ప్రాంతాన్ని ఆర్థిక శక్తిగా మార్చగలమన్న దానికి శ్రీసిటీ ఒక చక్కటి ఉదాహరణ అని అన్నారు.చర్చా వేదికకు అధ్యక్షత వహించిన సెజ్ ల కేంద్ర మాజీ జోనల్ డెవలప్‌మెంట్ కమీషనర్ డాక్టర్ ఎల్.బి.సింఘాల్,ఇతర ప్రముఖులు శ్రీసిటీ ప్రత్యేకతలను ప్రశంసించారు.ఇపెక్స్ కేంద్ర డైరెక్టర్ జనరల్ అలోక్ చతుర్వేది అధ్యక్షతన జరిగిన ఈ అంతర్జాతీయ సదస్సులో ఇపక్స్ చైర్మన్ భువనేష్ సేథ్, ప్రొఫెసర్లు హెూల్గర్ గోర్గ్, అరి కొక్కో తదితరులు పాల్గొని ఈ కార్యక్రమం లక్ష్యాలను వివరించారు.దేశ విదేశాలకు చెందిన ప్రముఖ ప్రొఫెసర్లు సెజ్‌లు మరియు విధానాలపై సోదాహరణ ప్రసంగాలు చేశారు.దేశ పారిశ్రామికాభివృద్ధిలో భాగస్వామ్యం,సామాజికభివృద్ధికి దోహదపడే ప్రణాళికలు,మొదలైన అంశాలు శ్రీసిటీ యొక్క పాత్రను ప్రస్ఫుటంగా చాటుతున్నాయి.

### శ్రీకాళహస్తీశ్వరుడు సేవలో

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కుటుంబ సభ్యులు



స్వామివారిని దర్శించుకున్న న్యాయమూర్తి కుటుంబ సభ్యులు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా ప్రధాన్ న్యాయమూర్తి కృషికేష్ రాయ కుటుంబ సభ్యులతో విచ్చేశారు. వారిని ఆలయ అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక రాహు కేతు పూజ అనంతరం శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు.శ్రీ మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద శేష వస్త్రంతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి తీర్థప్రసాదాలను అందజేశారు. వేద పండితులు వేదమంత్రాలతో ప్రత్యేకంగా ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఈఓ సతీష్ మల్లి, పి.ఆర్.ఓ నాగభూషణం నాయక్ , ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఒబ్బు పుల్లయ్యకు ఘనమైన నివాళులు

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండలంలోని చెంబేడు గ్రామానికి చెందిన వైస్సార్సీపీ మండల కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం సోదరులు ఒబ్బు పుల్లయ్య సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు.సమాచారం అందుకున్న మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి చెంబేడు గ్రామనికి చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.అనంతరం సోక సంద్రంలో ఉన్న కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.ఆయన వెంట నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ గుండాల సురేష్ రెడ్డి, వైసీపీ నాయకులు పివి రమణా రెడ్డి, బండి బాలు, సాగి జితేంద్ర, అట్ల గోపాల్ స్థానికులు వైస్ ఎంపిపి బెల్లపు వెంకటరాఘవ రెడ్డి, సర్పంచ్ పిన్నాబత్తిన ధర్మయ్య, మాజీ జడ్పీటీసీ సభ్యులు గునిశెట్టి వెంకటే శ్వర్లు, సచివాలయ కన్వినర్ శ్రీపురం మునిరాజ తదితరులు ఉన్నారు.



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# ఎన్నికల అధికారి తీరుపై అసహనం వ్యక్తం చేసిన నరసింహ యాదవ్




**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంటలో ప్రైవేట్ గోడౌన్ వద్ద వైఎస్ఆర్సిపి ప్రచార ఎన్నికల సామాగ్రి లారీని స్వాధీనం చేసుకున్న అనంతరం సంఘటన స్థలాన్ని చేరుకున్న తిరుపతి పార్లమెంటరీ అధ్యక్షుడు నరసింహ యాదవ్ మాట్లాడుతూ... ఈ ప్రైవేట్ గోడౌన్ వద్ద వైసిపి ప్రచార సాధనాలపై లపై నిగ్గు తేల్చాల్సింది అని నరసింహ యాదవ్ డిమాండ్ చేశారు. ఇక్కడ ఇంత తంతు జరుగుతున్న స్థానిక రెవెన్యూ అధికారులు, ఎన్నికలు యంత్రాంగం ఏమి అంటి అంటనట్టు నిమ్మకి నీరు ఎత్తినట్టు ఉన్నారంటూ అధికారులపై మండిపడ్డారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ఓటర్లను ప్రభావితం చేసేందుకు భారీగా పన్నగాంపనితోందని స్థానిక గోడౌన్ లో భారీగా ఉన్న డంపును పోలీసు అధికారులు కానీ ఎన్నికల అధికారులు కానీ ఇంతవరకు కూడా చర్యలు తీసుకోలేదు ఎందుకని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా, ఇటు నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్ఆర్సిపి పార్టీ మరియు నాయకులు చేస్తున్న పనులు తెలుగుదేశం రాష్ట్ర విభాగం సంపూర్ణంగా పరిశీలిస్తుందంటూ ఈ విషయాన్ని అంత తేలిగ్గా వదల పొమ్మంటూ పోలీసులపై అధికారులపై విరుచుకుపడ్డారు. తక్షణమే సీజ్ చేసిన వాహనంలో ఎటువంటి వస్తువులు ఉన్నాయో మీడియా ముందు మరియు తెలుగుదేశం నాయకులు ఇతరత్రా రాజకీయాల నేతల ముందు మరియు గోడంను తెరిచి పంచనామ నిర్వహించాలంటూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట టిడిపి మండల అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, రేణిగుంట టిడిపి పట్టణ అధ్యక్షుడు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోహిత్ రెడ్డి గెలుపుకు సి రామాపురం ప్రజలు మేమంతా సిద్ధం

## చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కుటుంబంతోనే చంద్రగిరి అభివృద్ధి

## గడపగడపలో చెవిరెడ్డి ధ్యానేష్‌కి అపూర్వ స్వాగతం



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** మండలం లోని సి ,రామాపురం పంచాయతీ పరిధిలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తమ్ముని కుమారుడు చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి పల్లెబాట కార్యక్రమంలో పాల్గొన్న ఆయనకు వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు మహిళలు అపూర్వ స్వాగతం పలికారు అనంతరం ధ్యానేష్ రెడ్డి గడపగడపకు వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు తమ పెద్దనాన్న నియోజకవర్గం ప్రజలకు చేస్తున్న గుర్తు చేశారు రాష్ట్రంలో చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యేగా మా అన్నయ్య మోహిత్ రెడ్డిని ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎంపిపి ఏవి బ్రహ్మానందం రెడ్డి, మండల కన్వీనర్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి,జడ్పిటిసి సభ్యురాలు ఢిల్లీ రాణి, మాజీ ఎంపీపీ నాయకులు అత్తూరు దామోద రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు వల్లెటి భాను కుమార్ రెడ్డి, రామాపురం పంచాయతీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం రెడ్డి, డివిజనల్ అధ్యక్షులు బాబు యాదవ్, రామపురం పంచాయతీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి, రామాపురం పంచాయతీ అధ్యక్షులు వేణు రెడ్డి, పుష్ప కాంత్ రెడ్డి, మురళి రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి,యశ్వంత్ రెడ్డి, భాస్కర్ రాయల్, వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# పోలీసులను రక్షణ కోరిన ప్రేమ జంట



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రేమి ంచుకుని పెళ్లి చేసుకున్నాం మాకు రక్షణ కల్పిం చాలని కోరుతూ ఓ ప్రేమ జంట స్థానిక పోలీసులను ఆశ్రయిం చింది వారి కథనం మేరకు... చౌడేపల్లి మండలం చారాల పంచాయతీ ఓదులుపేటకు చెందిన సి కీర్తి అదే గ్రామానికి చెందిన రాజశేఖర్ రెడ్డి గత ఆరు నెలలుగా ప్రేమించుకుంటున్నారు తాము మేజర్లు కావడంతో ఈనెల 20న ఇరువురం వెళ్లి పెళ్లి చేసుకున్నామని కీర్తి తెలిపింది తన కుటుంబ సభ్యులు బంధు వులతో తనకు భర్త రాజశేఖర్ రెడ్డికి ప్రాణహాణి ఉందని వారి నుంచి రక్షణ కల్పించాలని పోలీసులను ప్రేమ జంట పోలీసులను ఆశ్రయిం చారు. పోలీసులు వారు ఇరువురు మేజర్లు కాబట్టి ఇరు కుంటుం బాల వారిని పిలిపించి విషయం తెలియజేశారు. వారు మేజర్లు కాబట్టి వారికి ఎటువంటి సమస్యలు శృష్టించకూడదని ఇరువురి తల్లిదండ్రుల వద్ద వ్రాతపూర్వకంగా స్టేట్ మెంటును తీసుకొని వారిని ఇంటికి పంపించారు.

# ఎన్నికల నిర్వహణకు సహకరించండి

## ఎన్నికల అధికారి అదితి సింగ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికలు సక్రమంగా జరిగేందుకు ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనలను అన్ని రాజకీయ పార్టీలు తప్పని సరిగా పాటించాలని తిరుపతి అసెంబ్లీ ఎన్నికల అధికారి, అదితి సింగ్ తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల అధికారి ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని పార్టీలు సహకరించాలన్నారు. రాజకీయ సమావేశాలకు, ర్యాలీలకు, వినియోగించే వాహనాలకు కూడా తప్పని సరిగా అనుమతులు పొందాలన్నారు. ఎవరి ఓటు అయిన తాజా జాబితాలో లేకపోతే ఏప్రిల్ 15 లోపు తగిన ఆధారాలతో దరఖాస్తు చేసుకొంటె, ఆ ఓటును తిరిగి కల్పించడం జరుగుతుందని ఒక ప్రశ్నకు జావాబుగా తెలపడం జరిగింది. ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైన ప్రవర్తిస్తే ఎన్నికల కమిషన్ చట్టప్రకారం తగు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, అదనపు రిట్నరింగ్ అధికారులు అర్బన్ తహాసిల్దార్ వెంకటసూర్య నారాయణ రెడ్డి, మునిసిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ తహాసిల్దార్ జీవన్ పాల్గొన్నారు.



# ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బి.వి.ఎం శివశంకర్



**పలమనేరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలోపలమనేరు బైరెడ్డిపల్లి,గంగవరం, వి కోట, పెద్దపంజాణి మండలాల్లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బివిఎం శివశంకర్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి మేనిఫెస్టోలోని కరపత్రాలు అందించి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలనిఆయన ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏపీ చీఫ్ పిసిసి అధ్యక్షురాలు షర్మిల ఆదేశాల మేరకు పలమనేరు నియోజకవర్గంలోని యువత నిరుద్యోగ యువకులు ఉద్యోగులు అందరితో కలిసిమెలిసి ప్రచారంలో అందరినీ కలుపుకొని కాంగ్రెస్ పార్టీ విజయానికికృషి చేస్తున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతనను అభ్యర్థిస్తే తాను పోటీ లో నిలబడతానన్నారు. అదేవిధంగా ప్రచారంలో కూడాతనదైన శైలిలోఏపీకి ప్రత్యేక హెూదా, యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంరావాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పై రోజ్, సుధాకర్, నాగరాజ్, నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# న్యాయశాస్త్ర సామాజిక బాధ్యత కావాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్**

న్యాయశాస్త్ర అధ్యయనం ప్రజలకు సేవ చేసేందుకు ఉపయోగించే ఒక మంచి ఔషధం కావాలని, ఇది ఒక సామాజిక బాధ్యతగా కొనసాగాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డివై చంద్ర చూడ్ అన్నారు. మంగళవారం ఎస్వీ యూనివర్సిటీలో ఐదేళ్ల న్యాయ శాస్త్ర కోర్సు పదేళ్లు పూర్తయిన సందర్భంగా ఎస్వి ఆడిటోరియంలో ఉత్సవాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని దశాబ్ది ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. దాదాపు 1500 మంది పైచిలుకు విద్యార్థులకు వారు తన ఉపన్యాసం ద్వారా దిశానిర్దేశం చేశారు. న్యాయ శాస్త్ర అధ్యయనం ప్రజలకు సేవ చేసేందుకు ఉపయోగించే ఒక మంచి ఔషధం కావాలని, సామాజిక బాధ్యత కావాలని కాబోయే న్యాయవాదులను కావాలని తెలిపారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి తన తండ్రి, నాటి భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వై. బి. చంద్రచూడ్ శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంకి 1982 మార్చి లో వచ్చారని గుర్తు చేసుకున్నారు. గతంలో న్యాయ శాస్త్ర డిగ్రీని రెండవ డిగ్రీగా చేసేవారని, ఇప్పుడు న్యాయ శాస్త్ర డిగ్రీని ఏకైక డిగ్రీగా ఎంచుకుని దీక్షతో పూర్తి చేస్తున్నారని తెలిపారు. నేడు విద్యార్థినులు సగం కంటే ఎక్కువగా న్యాయశాస్త్ర విద్య చదవడం అభినందనీయ మన్నారు. తాము చదివే రోజుల్లో క్లాసుకు ఒకరిద్దరు విద్యార్థినులు మాత్రమే వుండేవారన్నారు. తాము విశ్రాంతిగా కాఫీ తాగే సమయంలో కూడా తమ భుజ స్కంధాలపై ఎంతటి బాధ్యతలు వున్నా యో గుర్తు చేసుకుంటూ వుంటామన్నారు. తమకు న్యాయ విద్యను నేర్పించిన గురువుల మేధస్సు అసాధారణ మైనదని, వారు అపార జ్ఞానాన్ని తనకు పెంచడం వల్ల తాను ప్రధాన న్యాయమూర్తి స్థాయిలో వున్నానని గుర్తు చేసుకుంటూ, విద్యార్థులకు గురువుల విశిష్టతను వివరిం చారు. నేషనల్ లా యూనివర్సిటీ లలో చదివినవారు మాత్రమే గొప్పగా రాణిస్తారని అనుకోవడం నిజం కాదని, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో చదివినా కృషితో మంచి న్యాయాన్ని సమాజానికి అందించ వచ్చునని తెలిపారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన రాయలసీమలో స్థాపించిన ఈ విశ్వ విద్యా లయం 70 సంవత్సరాల పయనంలో




ఏన్నో మైలురాళ్ళు చేరుకుందని, నేడు రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో రెండవ స్థానంలో వుందని తెలిపారు. శ్రీవేంకటేశ్వర విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మహమ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ.. సైన్స్ , కృత్రిమ మేధ రంగాల్లో నూతన కోర్సులు ప్రారంభించిందని తెలిపారు. శ్రీవేంకటేశ్వర విశ్వ విద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పద్మ నాభం మాట్లాడుతూ. ఐదు సంవత్సరాల న్యాయశాస్త్ర కోర్సు డీన్ ఆచార్య వి. ఆర్.సి.కృష్ణయ్య లా కోర్సు నిర్వహిస్తున్న విధి విధానాలను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీపద్మావతి మహిళా విశ్వ విద్యా లయం వైస్ ఛాన్సలర్ భారతి, రిజిస్టర్ రజిని, జిల్లా న్యాయాధికారులు, న్యాయశాస్త్ర విభాగ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీ అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేస్తాం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** టిడిపి అధికారంలోకొస్తే వైకా పా ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను వెంటనే రద్దు చేస్తామని మాజీ మంత్రి అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు పట్ట ణం లోని కోర్టు సమీపంలో మంగళవారం పలమనేరు బార్ అసోసియేషన్ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ నాయకులు ఆయనకు ఘన స్వాగతం తెలియ జేసి సన్మానించారు. అనంతరం వారినుద్దేశించి ఆయన మాట్లాడు తూ....ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు కొరకై న్యాయ వాదులు చేస్తున్న పోరాటానికి అన్ని రాజకీయ పార్టీలు ప్రజలు మద్దతు తెలపాల్సిన అవసరముంది...ల్యాండ్ టైటిల్ యాక్ట్ పై ప్రజలకు మరింత అవగాహన కావాలి.గత ప్రభుత్వ హయాంలో నూతన కోర్టు భవనానికి కృషి చేశాం కక్షిదారులకు సత్వర న్యాయం కోసం అవసరమైతే కోర్టు అప్ గ్రేడ్ కోసం భవిష్యత్తులో బార్ అసోసియేషన్ సూచనల మేరకు నా వంతు సహకారం అందిస్తా... రేపు పలమనేరులో జరగనున్న చంద్రబాబు ప్రజాగళం సమావే శానికి హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థినైన నాకు మీ అందరి సహాయ సహకారాలు అవసరమన్నారు.రాష్ట్ర భవిష్యత్ గురించి ఆలోచించండి.రాష్ట్రంలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఈ ఎన్నికలను ప్రత్యేకంగా చూడమని కోరుతున్నా మన్నారు.రాష్ట్ర విభజన సమయం లో అందరికంటే ఎక్కువ పోరాడిన వారు న్యాయవాదులే.మళ్ళీ వైకాపా ప్రభుత్వం అధికారంలోకొస్తే బటన్ నొక్కే కార్యక్రమం తప్పా మరే కార్యక్రమం ఉండదు.ఆదాయాన్ని సృష్టించి బటన్ నొక్కితే సమస్య లేదు.కానీ అప్పుల మీద అప్పులు చేసి బటన్ నొక్కడమనేది మూరు?లు కూడా చేయని పని అన్నారు. దూర దృష్టి ఆలోచన లేనటువంటి వ్యక్తి జగన్ రెడ్డి.అలాంటి ఆలోచనలు వ్యక్తులు నిజంగా రాష్ట్రానికి ద్రోహం చేస్తారు.రాష్ట్రానికి ఇలాంటి వారి వల్ల నష్టం జరుగుతుంద అని తెలిసి కూడా ఖండించకపోతే మనము తప్పు చేసినట్టే రాష్ట్రాన్ని అభివృద్ధి పరంగా ముందంజలో నిలబెట్టుకోవాలంటే విజన్ ఉన్న చంద్రబాబు నాయకత్వాన్ని బలపర్చాలి.నేను పలమనేరును వదలను. నేను ఉన్నంత వరకు మీతోనే ఉంటా... మీ కోసమే పని చేస్తా...ఈ సమావేశంలో పలమనేరు బార్ అసోసియేషన్ సభ్యులు కే.లక్ష్మీపతి, జే.సుబ్రహ్మణ్యం, పరమశివప్ప, మధుసూదన్, ఎల్. భాస్కర్, లోకేష్, జగదీష్, షేక్ షరీఫ్, లక్ష్మణ్, చంద్రశేఖర్, కృష్ణప్ప, మునిరాజులు, సుబ్బరామయ్య, మహిళా న్యాయవాదులు భర్కత్, సంధ్య, చాందినీ తదితరులు పాల్గొన్నారు.

## నగరం లోని ఐదు, ఆరు డివిజన్లలో ఇంటింటి ప్రచారం



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని తెలుగుదేశం, జనసేన,బిజెపి ఉమ్మడి అభ్యర్థి గురజాల జగన్మోహన్ తెలిపారు. మంగళవారం నగరం లోని స్థానిక ఐదవ డివిజన్ కు చెందిన ఓం రాందాస్ గుడి లో ప్రత్యక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. సాంబయ్య కండ్రిగ, హౌసింగ్ కాలనీ హరిజన వాడ, సి.కే.పల్లి, రఘురాం నగర్, పోలీస్ కాలనీ, విజయనగర్ , కామేశ్వర్ నగర్, మురుగానపల్లి, చెంగలరాయ మిట్ట, త్యాగరాజ వీధి, జామ తోట రాజాజీ నగర్, ఆరవ డివిజన్ నందు గల పలు ప్రదేశాలలో ఇంటింటి ఎన్నికల ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా జి జే యం ప్రజలతో మమేకమై చిత్తూరు నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, ఇందుకు నియోజకవర్గ ప్రజలు తమ విలువైన ఓట్లను టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి చిత్తూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనకు వేయాలని అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, బాజీ మేయర్ కటారి హేమలత, మాజీ కార్పొరేటర్ వసంత కుమార్,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, యస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బాబు,మండల అధ్యక్షులు పూర్ణచంద్ర,రామ భద్ర, సీనియర్ నాయకులు రాజేంద్ర నాయుడు, చిట్టిబాబు, ఎ.శ్రీనివాసన్, దొరబాబు గౌడ్, పాండియన్,నసేన నాయకులు దయారం, యశ్వంత్, మురుగ,వెంకటేష్,శేఖర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాన్ గుర్తుకు ఓటేసి బియ్యపు మధుసూదన్ రెడ్డిని గెలిపించండి

**- వైసీపీ మహిళా నేత బియ్యపు పవిత్ర రెడ్డి**



శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్

2024 సార్వత్రిక ఎన్నికల ఏర్పేడు మండలం, మోదుగులపాలెం పంచాయతీ సిద్దయ్య గుంట, దళితవాడ, కుమ్మరమిట్ట, ఎస్.టి కాలనీ ప్రచారంలో భాగంగా మంగళ వారం జగనన్న చేసిన అభివృధి,సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియచేస్తూ ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి కుమార్తె పవిత్ర రెడ్డి బియ్యపు పవిత్ర రెడ్డికి ఏర్పేడు మండల వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పవిత్ర రెడ్డి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా మన జగనన్న ప్రతి ఒక్క సంక్షేమ పథకం మహిళల కాతలోనే వేస్తున్నారు, అక్కచెళ్ళమలకు ఇచ్చిన మాట ప్రకారం నాలుగు విడతలు రుణాలు మాఫీ చేశారు, మహిళల రక్షణ కోసం దిశ చట్టాన్ని తీస్కొనివచారు,మహిళల అభివృధి కోసం పాటుపడిన జగనన్నకు ఓట్ ఓసి ముఖ్యమంత్రిని చేసి రుణం తీర్చుకోవాలని అన్నారు.ఇప్పుడు ఎనికలు అన్నగా ప్రతి ఒక్క పార్టీ వాలు ప్రజల వద్దకు వచ్చి మీకు ఎ సమస్య ఉన్న పరిష్కారిస్తమని కపట ప్రేమ చూపిస్తున్నారు,ఈ నాలుగు సంవత్సరాలు అదే నాయకులు ఏమైపోయారు మీరు అందరూ ఒక్కసారి ఆలోచించవలసిందుగా కోరుచున్నాను అని అన్నారు.గెలిచినప్పటి నుంచి మా నాన్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి నిరంతరం ప్రజాసేవలోనే ఉంటూ ప్రజలకి సేవ చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల ఇంఛార్జి కిషోర్ రెడ్డి, మండల అధ్యక్షులు రమణయ్య యాదవ్,సింగిల్ విండో చైర్మన్ జనార్దన్ యాదవ్,వైస్ ఎంపిపి జనార్దన్ రెడ్డి,కో ఆప్షన్ మెంబర్ బత్తి సెట్టి,రాజేంద్ర, సురేఖమ్మ, సుందరయ్య, మురగప్ప, సుబ్రమణ్యం, బాబు,దాము,సదాశివం,చంద్ర శేఖర్, రాజ, రమేష్, శ్రీనివాసులు, చంగయ్య, క్రిష్ణయ్య, శ్రీనివాసులు, యాగయ్య,చంటి, జయ్ చంద్ర, క్రిష్టయ్య,లక్ష్మీపతి,సుధాకర్,గణపతి ప్రకాష్, చందు,నాగార్జున రెడ్డి,లోకనాదం రెడ్డి,గాలి గుణశేఖర్ నాయుడు,చెంగల రాజు,శేఖర్ రాజు, జయ్ ముని, మునిరత్నం నాయుడు,శేఖర్ నాయుడు,రాంబతయ్యా యాదవ్,రవి చంద్ర,వరదయ్య,ప్రభాకర్ రెడ్డి, మని రాజు,రాందాస్,వెంకటేష్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇంటి వద్దకే వెళ్లి నిస్వార్థంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను వాలంటీర్లు అందిస్తున్నారు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పేదల ఇంటి వద్దకే వెళ్లి నిస్వార్థంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను వాలంటీర్లు అందిస్తున్నారని పలమనేరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్లను టెర్ర రిస్టులు, స్లీపర్ సెల్స్ అంటూ శ్రీకాళహస్తి టీడీపి ఇంచార్జ్ బొజ్జల సుధీర్ ఆరోపించడం చాలా బాధించిందన్నారు.అందులో ఏమాత్రం నిజం లేదు. అతని బరితెగింపు వ్యాఖ్యలను ఖండిస్తున్నాను..ఆయన కేవలం రాజకీయ లబ్ధి కోసం అలా మాట్లాడాడు. నవరత్నాల పథకాలు పరిపాలన సంస్కరణలను వివక్ష లేకుండా ప్రతి పేదవాడికి చేరవేసే బాధ్యత తీసుకున్న యువ సైన్యమే “వాలంటీర్ వ్యవస్థ”. చంద్రబాబు పాలనలో ఏర్పాటు చేసిన జన్మభూమి కమిటీలు ఆ పార్టీ అధి కారం నుంచి దిగిపోవడానికి కారణమయ్యా యి. 2019లో మనం ఏర్పాటు చేసిన వాలంటీర్ వ్యవస్థ మన ప్రభుత్వం ప్రతి ఎన్ని కల్లో ఘనవిజయానికి కారణం అయింది. ప్రజలకు మంచి జరిగితే పచ్చ మూక సహిం చలేకపోతున్నారు. మంగళ వారం మన మంతా చూస్తున్నాం... ప్రజలకు మేలు చేస్తు న్న వాలంటీర్లపై, వాలంటీర్ వ్యవస్థపై కొంత మంది నరరూప రాక్షసులు ఎలా నీచాతి నీచంగా దాడి చేస్తు న్నారో! వీరి ప్రభుత్వం అధికారం లోకి వస్తే ప్రజలకి మంచి చేసే ఈ వ్యవస్థను రద్దు చేస్తారట! రాష్ట్ర ప్రజలంతా మళ్లీ ప్రభుత్వ పథకాలు పొందడానికి ప్రభుత్వ కార్యా లయాల చుట్టూ తిరిగే పరిస్థితి తీసుకొస్తారట! మళ్లీ జన్మ భూమి కమిటీ ల్లాంటి వ్యవస్థను తీసుకొచ్చి, పెత్తం దారులకు లంచాలు ఇచ్చి పనులు చేయిం చుకునే పాత పద్ధతికి శ్రీకారం చుడతారట! ప్రజలంతా ఒక్కసారి ఆలోచన చేయండి... మనకి ఎలాంటి వ్యవస్థ కావాలి అని! ప్రజలకు మేలు చేస్తున్న వాలంటీర్ వ్యవస్థపై నీచమైన మాట లతో విరుచుకు పడుతున్న కొంతమంది రాజ కీయ నాయ కులకి ఏవిధంగా బుద్ధి చెప్పాలో మీరే చెప్పాల న్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సి లర్లు మండి సుధా, మురళీకృష్ణ,శ్యాంసుందర్ రాజ్, నాగ రాజ్, రహీం ఖాన్, ప్రహల్లాద, గిరి రాజారెడ్డి, జగ్గా, షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.

### చైతన్య వంతమైన ప్రాజాస్వామ్యానికై

## మన ఓటు చాలా విలువైనది




**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** చైతన్య వంతమైన ప్రజా స్వామ్యాయానికై మన ఓటు చాలా విలువై నదని మండల సెర్ప్ ఏపీఎం అన్నారు. మం డల లో స్వీప్ లో సెర్ప్ ఏపీఎం నర్వోత్తమ రెడ్డి ఆధ్వర్యంలో మంగళ వారం నీ ఓటు నీ భవిష్యత్ అనే కార్య క్రమంపై ద్వాక్రా సభ్యు లు, వివో ఓబిలకు అవగాహన క ల్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్య క్రమంలో సెర్ప్ ఏపీఎం నర్వోత్తమ రెడ్డి మాట్లాడుతూ అందరు మహిళ లు ఓటింగ్ వేసి నూటికి నూరు శాతం ఓటింగ్ వేసే విధంగా విఓ లలో, స్వయం స హాయక గ్రూపులలో మీటింగ్ పెట్టి అవ గాహన కల్పించాలని తెలిపారు. అనంతరం ర్యాలీ, మానవ హారం చేపట్టారు. మండల కేంద్రంలో ర్యాలీ నిర్వ హించి ప్రజలకు అవగాహన కల్పిం చారు. ఓటే బలమైన ఆయుద మని తెలి పారు. ఈ కార్యక్రమంలో సి.సి. మునిరత్నం, ఈ.సి సభ్యులు అనిత, సంపూర్ణ, కళ్యాణి, విమల, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి వచ్చిన యేడాదిలో కుప్పంకు హంద్రీనీవా నీళ్లు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు.



**కుప్పం, మేజర్ న్యూస్:** ట్యాంకర్ లో నీళ్లు తెచ్చి పోసి సినిమా సెట్టింగ్ లాగా గేటు పెట్టి జగన్ బటన్ నొక్కి వెళ్లిపోయారు. బటన్ నొక్కినా నీళు నీళ్లు రాలేదనీ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కుప్పం రెండో రోజు పర్యటనలో భాగంగా విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెచ్చిపోసిన నీళ్లు తెల్లారేసరికి ఇంకిపోయాయి. అద్దెకు తెచ్చిన గేట్లను సాయంత్రానికే అధికారులు వచ్చి ఎత్తుకెళ్లారు. ఇలాంటి సెట్టింగుల సీఎం వస్తాడని డైరెక్టర్లు, నిర్మాతలు కూడా అనుకోలేదు కుప్పం భూమిపై నడిస్తే అరిగిపోతాడని రెండు హెలిప్యాడ్ లు ఏర్పాటు చేసి తిరిగాడు. ఆర్టీసీ బస్సులు, స్కూల్ బస్సులున్నీ పెట్టి జనాన్ని తరలించారు. ఇలాంటి ఘనకార్యాలు చేసిన నువ్వు...నన్ను ఓడిస్తావా.?. ప్రజలు ఛీ కొడతారన్న ఇంగితజ్ఞానం కూడా లేకుండా నీళ్ల తెచ్చానంటూ డ్రామాలాడారు. ఐదేళ్లుగా నడిపిన వైసీపీ డ్రామా కంపెనీని శాశ్వతంగా మూసేయబోతున్నారు. రోడ్డు మార్గం ద్వారా పర్యటనకు మళ్లీ కుప్పం వస్తానని చెప్తున్నాడు...ఏం మొహం పెట్టుకుని వస్తావు.? హెలికాప్టర్ లో వస్తే చెట్లు నరికించేశాడు...రోడ్ల మీద వస్తే ఇళ్లు పీకేస్తాడేమో.? నిర్లక్ష్యం ఉండవచ్చు కానీ...కక్ష కట్టి నిర్లక్ష్యం వహించడం సమంజసం కాదు.నీకు కొన్ని ఓట్లు వేసిన పాపానికి ఇలా చేయడం దుర్మార్గం. జరగని అరాచకం రాష్ట్రంలో ఏమన్నా ఉందా? ఉత్తుత్తి బటన్ నొక్కి నీళ్లు వదిలారు...కనీసం మట్టి పెళ్లలు కూడా తడవలేదు.రాష్ట్రంలో రికార్డులు తారుమారు చేస్తు న్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు, సర్టిఫికేట్లపై జగన్ ఫోటో పెట్టుకు న్నారు. ప్రజాకోర్టులో జగన్ ను శిక్షించాలి. ప్రజల సొమ్మును దుర్వి నియోగం చేస్తున్నారు. వలంటీర్లు సేకరించిన ప్రజల వ్యక్తిగత సమాచారం వలంటీర్లు, ఐప్యాక్ వద్ద ఉంది..వలంటీర్ల వద్ద ఉన్న ఫోనులు కూడా వెనక్కి తీసుకోవాలి.కుప్పంలో మెడికల్ కాలేజీతో పాటు అన్నీ అభివృద్ధి చేశా...పులివెందులను కూడా అభివృద్ధి చేశాను. గతంలోనూ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు కుప్పంలో ఇజ్రాయేల్ టెక్నాలజీ నిలిపివేశారు. ఇప్పుడు జగన్ వచ్చాక మొత్తం నాశనం చేశాడు. సంపదను కొల్లగొట్టారు .కు ప్పంలో నీతి, నిజాయితీ ఉంది. నేను ఏ ఎన్నికలకు రాకుండా వాళ్లే నామినేషన్ వేయించి గెలిపించారు. గుండిశెట్టిపల్లెలో బసవేశ్వరస్వామి మాన్యం భూమిని కొట్టేయాలని చూస్తున్నారు.జె.బ్రాండ్స్ వచ్చాయని చెప్పి నప్పుడు కాదని నిరూపించకుండా మాపై దాడులకు దిగారు. గంజాయి వచ్చిందని చెప్తే మా కార్యాలయంపై దాడి చేశారు. డ్రగ్స్ పై కనీసం స్పందించలేదు.నేర సామ్రాజ్యానికి విజయసాయిరెడ్డి వరల్డ్ ఫిగర్. తప్పులు చేసి ఎదుటివారిని నిందిస్తున్నారు. ప్రజలు తిరగబాటు చేయనం త వరకూ వీళ్లు అరాచకాలు చేస్తూనే ఉంటారు. రాష్ట్ర బ్రాండ్ ను దెబ్బతీ శారు. అధికారంలోకి వచ్చిన వెంటనే హంద్రీనీవా పూర్తి చేసి యేడాదిలో నీళ్లు కుప్పంకు ఇస్తాం.జగన్ కు ఓటేస్తే ఎవరి కుటుంబానికి వారు అన్యాయం చేసినట్లే. జగన్ ఇచ్చిన జీవోలు, నొక్కిన బటన్లు అన్నీ డమ్మీలే. ఇంత విధ్వంసాన్ని నా జీవితంలో చూడలేదు..అన్నీ సరిచేస్తాం. రెస్కోను కొనసాగిస్తాం అన్నారు.



# అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే మెగా డీఎస్సీ ఫైలుపై సంతకం.




.నాడు ఎలక్ట్రానిక్ ఎక్స్ ఛేంజ్ పెడతానంటే ఎగతాళి చేశారు...కానీ చేసి చూపించాను. డి రెగ్యులేషన్ తో టెలీ కమ్యునికేషన్ విధానాన్ని తీసుకొచ్చాం. నా తమ్ముళ్ల కోసం జీవితాంతం పని చేస్తా..రాష్ట్రంలో పెట్టుబడులు లేవు, ఉద్యోగాలు లేవు. యువత నిరాశతో ఇతర రాష్ట్రాలు, దేశాలకు వెళ్తున్నారు. రాష్ట్రంలో ఎలాంటి అవకాశాలు లేవు. మీ జీవితాలను చీకటి మయంచేసిన జలగను ఇంటికి పంపాలి..మోసం చేయడంలో జగన్ దిట్ట. జాబ్ కేలండర్ ఇస్తానన్నాడు...ఐదేళ్లు అయింది ఒక్క జాబ్ కేలండర్ అయినా వచ్చిందా.? యేటా డీఎస్సీ అన్నాడు...పెట్టాడా...పోతూ పోతూ డీఎస్సీ అన్నాడు. జగన్ వేలకోట్లు సంపాదించాలి...ఆయన పక్కనున్న దొంగలు వందల కోట్లు సంపాదించాలి. కానీ యువతకు మాత్రం ఐదు వేలు జీతం ఇచ్చే ఉద్యోగం కావాలి. మొన్నొక మంత్రిని చూశా హోటల్ సప్లై చేస్తూ యువతను కూడా అలాగే చేస్తానని చెప్పాడు.సరసమైన ధరలకే జగన్ గంజాయి వదిలాడు. ఎక్కడ బట్టినా గంజాయి దొరుకుతుంది. బె.బ్రాండ్స్ తీసుకొచ్చాడు. బ్రెజిల్ నుండి 25 వేల కేజీల డ్రగ్స్ విశాఖ పోర్టుకు తీసుకొచ్చారు.మన రాష్ట్రంలోని యువతంతా ఆలోచించాలి...మీ భవిష్యత్తుకు భరోసా ఇచ్చే బాధ్యత నాది. వైసీపీని చిత్తుగా ఓడించి ప్రజలకు వాస్తవాలు చెప్పాలి.2018లో గ్రూప్ వన్ కు నోటిఫికేషన్ ఇచ్చాను. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక విధానాలను మార్చి డిజిటల్ మూల్యాంకనం చేపట్టారు. నిరుద్యోగులు పోరాడారు...న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో మాన్యువల్ గా చేయాలని చెప్పింది. కానీ వీళ్ల మనుషులకు ఉద్యోగాలు ఇవ్వాలని మాన్యువల్ మూల్యాంకనం చేశారని కోర్టుకు తప్పుడు సమాచారం ఇవ్వడంతో కోర్టు వాతలు పెట్టింది..ఎన్నో ఏళ్లు చదివి మీరు ముందుకు వెళ్తే ఈ ప్రభుత్వం పోస్టులు అమ్ముకుంది. ఐదేళ్లలో రాష్ట్రానికి రూపాయి పెట్టుబడి వచ్చి ందా...ఒక్క ఉద్యోగం అయినా వచ్చిందా?. కియాకు 650 ఎకరాలు ఇచ్చి వేల ఉద్యోగాలు తెచ్చాం..కియా కార్లు 12 లక్షలు రోడ్లు మీద తిరుగుతున్నాయి. కానీ 8 వేల ఎకరాలు లేపాక్షి భూములను నాలెడ్జ్ హబ్ కు తీసుకున్నారు...కానీ వాటిపై ఇప్పుడు జగన్ కన్ను బడింది. 10 వేల కోట్లు విలువ చేసే భూములను రూ.500 కోట్లకు కొట్టేయాలని చూశారు.భూములు కేటాయించి ఉద్యోగాలు నేను ఇస్తే....స్కాములపైనే స్కాములు చేసిన వ్యక్తి జగన్. కుప్పం గ్రానైట్ ఎంతో పేరుగాంచింది. 5 ఏళ్లుగా వైసీపీ నేతలు దోచుకు ంటున్నారు. కేజీఎఫ్ తరహాలు గ్రానైట్ తవ్వి అమ్మేసు కుంటున్నారు...ఇక్కడే ఇలా జరిగితే ఇక రాష్ట్రంలో పరిస్థితి ఏంటి.? గనులు, ఇసుక, బెరైటీస్ లాంటి ఖనిజ సంపదనంతా దోచేశారు. ప్రజల ఆస్తి ప్రజలకే అం దాలి.టెక్నాలజీ దుర్మార్గుల చేతుల్లోకి వెళితే అరిష్టం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చారు. జగన్ ఇంట్లో కూర్చుని ఏమేమి రికార్డులు మార్చాలో వివరాలన్నీ రాసుకున్నారు. ఒంటిమిట్టలో సుబ్బారావుకు చెందిన 3 ఎకరాల భూమిని రాకార్డులు తారుమారు చేసి లాక్కున్నారు. దీంతో కుటుంబలో ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు. ఎన్డీయేలో ఉన్నా, లేకున్నా మైనారిటీలకు న్యాయం చేసింది టీడీపీనే. ఉర్దూను రెండు భాషగా చేశాం. మైనారిటీ సంక్షేమం కోసం కార్పొరేషన్ ను ఎన్టీఆర్ ఏర్పాటు చేశారు. నేను హజ్ హౌస్ లు కడప, విజయవాడలో నిర్మించా. మౌజన్, ఇమామ్ లకు గౌరవ వేతనం ఇచ్చాం. రంజాన్ తోఫా ఇచ్చాం...దుల్హన్ కింద రూ.50 వేలు ఆర్థికసాయం అందించింది. ఈప్రభుత్వం ఐదేళ్లలో ఒక్కపనైనా చేసింది. పార్లమెంట్ లో తెచ్చిన అన్ని పాలసీలకు వైసీపీ ముందుండి మద్దతు తెలిపింది.కానీ మేము రాష్ట్రాన్ని బాగుచేయడానికే పొత్తు పెట్టుకన్నాం. రూ.12 లక్షల కోట్ల అప్పులు చేశాడు అప్పుల అప్పారావు. రాష్ట్రాన్ని కాపాడటానికి బాధ్యతగా కలిసి ముందుకు వస్తున్నాం. జండాలు మూడు...కానీ మా అజెండా ఒక్కటే...అది ఏపీని కాపాడుకోవడమే. ప్రజలు గెలవాలి...రాష్ట్రం నిలవాలి.. అప్పుడే యువత భవిష్యత్తుగా బంగారం అవుతుంది. అధికారంలోకి వచ్చాక యువగళం ద్వారా 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఉద్యోగం వచ్చేదాకా రూ.3 వేల భృతి ఇస్తాం.కుప్పంను బెంగళూరు, కోలార్, కృష్ణగిరితో అనుసంధానం చేస్తాం. ఏ రైలువచ్చినా కుప్పంలో ఆగేలా చేస్తాం. విమాశ్రయాన్ని కూడా నిర్మిస్తాం...అక్కడి నుండే వ్యవసాయ ఉత్పత్తులు విదేశాలకు పంపవచ్చు. పాడి పరిశ్రమను ఇంకా అభివృద్ధి చేస్తాం. 20 అంశాలతో కుప్పం అభివృద్ధికి విజన్ రూపొందిస్తా.వైసీపీ నమ్ముకుంది రౌడీ ఇజాన్నే. వాలంటీర్లకు మనం వ్యతిరేకం కాదు...ఇంజనీరింగ్ చేసినవాళ్ల కూడా వాలంటీర్లుగా చేస్తున్నారు. వైసీపీ నేతలు చేయించే తప్పుడు పనులతో వాలంటీర్లు జైలుకు వెళ్లొద్దు. వాలంటీర్లు కూడా సమాజంలో భాగమే.. .వారిని కొనసాగించి మెరుగైన జీవితాన్ని అంది స్తాం .ఉద్యోగులకు జీతాలు ప్రజలు కట్టే పన్నులు నుండే వస్తాయి.రాజకీయ జోక్యం ఉద్యోగులు చేసుకోకూడదు. కరుడుగట్టిన వైసీపీ కార్యకర్తలు కూడా జగన్ కు ఓటేయరు. 2004లో కొత్తవాడు వస్తే ఇంకా బాగు చేస్తాడని అనుకుని ఓటేశారు...కానీ ఏం జరిగింది.? మళ్లీ 2019లో దుర్మార్గుడు వచ్చి ఒక్క ఛాన్స్ అనడంతో ఐస్ అయ్యారు...నిజస్వరూపం చూపించి దాడులు, పిడిగుద్దులు గుద్దాడు.డ్రామాల్లో జగన్ నెంబర్ వన్. హంద్రీనీవా నీళ్లు అంటూ సినిమా సెట్టింగ్ వేసి గేటు బెట్టి బురద చేశారు. జగన్ వెళ్లిపోయాక గేటు పీకేశాడు...బురద ఆరిపోయింది. ఇంకో నాటకంతో మళ్లీ కొత్త బిక్షగాడు మళ్లీ వస్తాడు. వాళ్లు చేసిన అన్యాయాలు చూసి చిత్తుగా ఓడించాలి.ఎన్డీయే ప్రభుత్వం రాగానే 60 రోజుల్లోనే మెగా డీఎస్సీ ఫైలుపై సంతకం పెడతాం. ఇప్పుడు వదిలిన డీఎస్సీని కొనసాగిస్తే ఈ దుర్మార్గులు మళ్లీ మ్యానేజ్ చేసి వారికి అనుకూలమైన వారని నియమంచుకునే ప్రమాదం ఉంటుంది...ఎన్నికల కమిషన్ కూడా దీనిపై నిర్ణయం తీసుకోవాలి. ద్రవిడ యూనివర్సిటీని ప్రక్షాళన చేసి అన్ని కోర్సులను ప్రవేశపెడతాం. కుప్పంను నాలెడ్జ హబ్ గా తయారు చేస్తా అన్నారు.

## టీడీపిని వీడి వైసీపీ తీర్థం పుచ్చుకున్న వేనాటి

**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:**సూళ్లూరుపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి భారీ షాక్ తగిలింది. సూ ళ్లూ రుపేట పట్టణానికి చెందిన ఓ కీలక నేత వేనాటి రామచ ంద్రారెడ్డి తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీ తీర్థం పుచ్చుకు న్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో గత 40 ఏళ్ల రా జకీయం నుండి వేనాటి రామచంద్రారెడ్డి తె లుగుదేశం పా ర్టీకి అహర్నిశలు కష్టపడ్డారు. సూళ్లూరుపేట నియోజక వర్గంలో 2019 2014 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ జెండా విజయకేతనం ఎగురవేసింది .దీంతో టిడిపి అధిష్టానం ని యోజకవర్గంలో టిడిపిని మరింత బలోపేతం చేయాలని నియోజకవర్గ బాధ్యతలను నెలవల సుబ్రహ్మణ్యం కి అప్పగి ంచారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ టిడిపి అధిష్టానం పేట టిడిపి టికెట్ ఖరారు చేసేటప్పుడు ఒక్క విషయం కూడ త నతో చర్చించలేదని వేనాటి రామచంద్రారెడ్డి తీవ్ర మనస్థా పానికి గురై పార్టీలో ఇన్ని సంవత్సరాల నుండి కష్టపడిన దానికి ఫలితం దక్కలేదని మనోవేదనకు గురై టిడిపిని వదిలి వైసిపిలో చేరినట్లుస్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం తాడేపల్లి ముఖ్య మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద సీఎం జగన్మోహన్ రెడ్డి ని ఆయన మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం సీఎం జగన్మోహన్ రెడ్డి పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సూళ్లూరుపేట నియోజ కవర్గంలో ముచ్చటగా మూడోసారి వైసీపీ జెండాను ఎగర వేసే విధంగా ని యోజకవర్గంలో కీలక పాత్ర పోషిస్తానని సీఎం జగన్ కి గట్టి హామీ ఇచ్చారు. వేనాటి తో పాటు మరి కొంతమంది కూడా టిడిపిని వీడి వైసీపీలో చేరుతున్నట్లు సమాచారం. వైయస్సార్సిపి రీజినల్ కోఆర్డినేటర్ పీవీ మిథున్ రెడ్డి , పేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య , వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురమల్లి రామ్ కుమార్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి , పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే లక్ష్యంగా సంక్షేమ పథకాలు

### పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరావు



**సోమల,మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ రెడ్డి ఐదేళ్ల పాలనలో మహిళా సాధికారతే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను అందించారని సోమల సింగిల్ విండో చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరావు,సచివాలయ కన్వీనర్ ఐలా సూరి తెలిపారు.మంగళవారం రాత్రి మండల కేంద్రంలో రెండవ రోజు పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ (ఎంపీ) అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిలకు మద్దతుగా బస్టాండు,దర్గాగుట్ట,బజారు వీధిలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వేంటనే మొదలు పెట్టి ఈ ఐదేళ్ల వంద శాతం పూర్తి చేసిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి సీఎం జగనన్నకే దక్కుతుందని తెలిపారు. అర్హత ఒక్కటే ప్రామాణికంగా కుల,మతాలు,పార్టీల కతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి నవరత్నాల పథకాలను అందించడం జరిగిందని అన్నారు.మరోక్క అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి, సంక్షేమ పాలన అందిస్తామని తెలిపారు. అనంతరం గడప గడపకు వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టిని ఆదరిస్తూ పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కోఅప్షన్ సభ్యులు మస్తాన్ సాహెబ్ ,మాజీ ఎంపీటీసీ రమణయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ మొగిళప్పగారి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ శ్రీరాములు,మాజీ ఎంపీటీసీ 2 వసంతమ్మ,ఉప సర్పంచ్ వసంతమ్మ,7 వ వార్డు సభ్యులు షేక్ అర్షియా,నేతలు వీ. రమణ,అడుసుపల్లె సురేంద్ర,కుమార్ రాజ,చెన్నకేశవులు (కేసీ),సాంబయ్య,షేక్ బాషా,ఆటో ప్రసాద్,ముబారక్,పురుషోత్తం,కాలనీ శ్రీరాములు,రాంబాబు,జుబేర్,షబ్బీర్,శెట్టివారి నాగరాజ,దశరధయ్య,గౌస్పీర్,బ్యాక్టరి మస్తాన్ వలీ,ఆటో నిసా ర్ బాషా,ఆటో శివ తదితరులు పాల్గొన్నారు.

**మేజర్ న్యూస్ వార్తకు స్పందన**

## మన్నెమాలలో అదుపులోకి వచ్చిన జ్వరాలు

**వైద్యాధికారుల పర్యవేక్షణలో వైద్య శిబిరాల నిర్వహణ.**

**మలేరియా జిల్లా వైద్యాధికారి పర్యటన,రక్త నమూనాల సేకరణ.**

**చిట్టమూరు మేజర్ న్యూస్**

చిట్టమూరు మండలం ఈశ్వరవాక పంచాయతీ మన్నెమాల ఎస్సీ కాలనీలో జ్వరాలు అదుపులోకి వచ్చినట్లు స్థానిక వైద్యాధికారిని కెనిహారిక మేజర్ న్యూస్ కు తెలిపారు. జ్వరాలతో మంచం పట్టిన మన్నెమాల మేజర్ న్యూస్ కథనానికి అధికారులు స్పందించారు. మంగళవారం గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ జ్వరాలు పూర్తిగా అదుపులోకి వచ్చేంతవరకు వైద్యాధికారుల పర్యవేక్షణలో వైద్య శిబిరాలను కొనసాగిస్తామన్నారు. మన్నెమాలలో గత 15 రోజుల క్రితం జ్వరాలను గుర్తించామని,నాటి నుండి రెండు రోజులకు ఒకసారి గ్రామంలో పర్యటిస్తూ తగిన సూచనలు,సలహాలు అందిస్తూ, మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు.ఈనెల 22న మెడికల్ క్యాంప్ నిర్వహించి, జ్వరాలపై ఇంటింటి సర్వే నిర్వహించామన్నారు. ఇల్లు, మురుగు కాలువల్లో నిల్వ ఉన్న లార్వా నిల్వలను గుర్తించి గ్రామం మొత్తం బ్లీచింగ్,క్లోరినేషన్,ఫాగింగ్ చేపట్టామన్నారు.గ్రామస్తులతో సమావేశాన్ని నిర్వహించి అవగాహనా కార్యక్రమం

నిర్వహించినట్లు కూడా తెలిపారు. ప్రస్తుతం మంగళవారం నుండి గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి,కొనసాగిస్తామ న్నారు. ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్న ఆమె గ్రామంలో జ్వరాల నియంత్రణకు చర్యలు చేపడుతున్నామన్నారు.జ్వరాలు పూర్తిగా అదుపులోకి వచ్చేంతవరకు వైద్య శిబిరాలను కొనసాగిస్తామన్నారు.స్థానికంగా దేవాలయం పక్కనున్న కోనేరులోని నీరు కలుషితమై జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయన్న అనుమానంతో బ్లీచింగ్,క్లోరినేషన్ చేపట్టామన్నారు. దోమల నివారణకు ప్రతి ఇంటి లోపల స్ప్రేయింగ్,రాత్రిపూట గ్రామంలో ఫాగింగ్ చేస్తున్నామన్నారు.ప్రస్తుతం జ్వరాలు అదుపులో ఉన్నాయని ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని,ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని,కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలన్నారు.ఆహారపు అలవాట్లు,దోమల నివారణకు చేపట్టాల్సిన చర్యలను గూర్చి వివరించి ,అవగాహన కల్పించారు. వ్యాధి లక్షణాలతో బాధపడుతున్న వారిని గుర్తించి ఇప్పటికే పరీక్షలు నిర్వహించి,మందులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.మరోసారి మలేరియా జిల్లా వైద్యాధికారి రూప్ కుమార్ గ్రామంలో పర్యటించి,రక్త నమూనాల సేకరించారని ,జ్వరాల నియంత్రణకు అవసరమైన మందుల పంపిణీ,చికిత్స ఎప్పటికప్పుడు అందించనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కే విజయ్ కుమార్ రెడ్డి,సబ్ యూనిట్ అధికారి రామరాజు, సూపర్వైజర్లు అలీమ్,దేవసేన,ఫార్మాసిస్ట్ మస్తాన్ బాబు,ల్యాబ్ టెక్నీషియన్ సురేష్,ఏఎన్ఎం లు,ఆశా కార్యకర్తలు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## పెయిడ్ న్యూస్‌పై నిశిత పరిశీలన అవసరం

. రాజకీయ పార్టీ లు అభ్యర్థుల పై వస్తున్న అడ్వర్టైజ్మెంట్ లను ఎప్పటికప్పుడు రిజిస్టర్ లలో నమోదు చేయాలన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా, ప్రైవేట్ ఎం ఎఫ్ లలో ప్రసారాల కొరకు ఎన్నికల కోడ్ అమలు రోజు నుండి, ప్రింట్ మీడియాలో ప్రకటనల కొరకు పోలింగ్ ముందు రోజులు, పోలింగ్ రోజున ప్రకటనల కొరకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసార అనుమతుల కొరకు వచ్చే పొలిటికల్ అడ్వర్టైజ్మెంట్ లను ఎన్నికల నిబంధనల మేరకు ఉన్నవి లేనివి పరిశీలించి ప్రీ సర్టిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రీ సర్టిఫికేషన్ కొరకు వచ్చే దరఖాస్తులను వరుస క్రమం ప్రకారం అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని ఎంసిఎంసి అనుమతులు లేకుండా ప్రసారం చేసే వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా ఎన్నికల అధికారి వెంట జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, డి ఆర్ ఓ బి. పుల్లయ్య, ఎం సి ఎం సి నోడల్ అధికారి బి. నాగేశ్వర రావు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### బ్యాంకులలో రూ 10 లక్షలకు పైగా జరిగే

# ఆర్థిక లావాదేవీలపై నివేదిక ఇవ్వాలి


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

### జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా బ్యాంకులలో 10 లక్షలకు పైబడి జరిగే ప్రతి లావాదేవీ వివరాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులుతో కలిసి బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఏప్రిల్ 18 న విడుదల కానున్నదని ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు వారి పేరు పై లేదా వారి ఏజెంట్ల పేరు పై ఖాతాలను ప్రారంభించే విషయంలో బ్యాంక్ వారు సహకరించాలని, అభ్యర్థులకు సంబంధించి నగదు బదిలీ సమయంలో సంబంధిత ఎన్నికల అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ ను భారత ఎన్నికల సంఘం విడుదల చేయడం జరిగిందని, బ్యాంకులలో 10 లక్షల పైగా లావాదేవీలు చేసే ఖాతాల మీద దృష్టి పెట్టె క్రమంలో అలా లావాదేవీలు నిర్వహించే ఖాతాల వివరాలను కమిటీకి అందజేయాలని అన్నారు. జిల్లాలో 24 బ్యాంకుల పరిధిలో 264 బ్రాంచ్ లు ఉన్నాయని, ఆర్థిక లావాదేవీల విషయంలో సమాచారం అందించాల్సిన బాధ్యత బ్యాంక్ ల పై ఉందని అన్నారు. జిల్లాలోని బ్యాంకులు తమ నగదు బదిలీలను ఇతర బ్రాంచ్ లకు చేసే సమయంలో ఇటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందుగానే వారు సంబంధిత రిటర్నింగ్ అధికారి, పోలీస్ అధికారులకు సమాచారం అందించి ఎటువంటి జాప్యం లేదా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అన్నారు. బ్యాంకర్లు నగదు బదిలీకి వాహనాలు మార్చకుండా ఉంటే వాహనాల నెంబర్లు ఇవ్వాలని, వాహనాలను మార్చి పంపినట్లయితే ఆ వివరాలను రిటర్నింగ్ అధికారి, పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలని, క్యూ.ఆర్ కోడ్ ద్వారా అనుమతి పొందాలన్నారు. బ్యాంకర్లతో సమన్వయం చేసుకునేందుకు చుడా వైస్ చైర్మన్ విశ్వనాథ్ ను నియమించారు. అదేవిధంగా ఎక్స్ పెండిచర్ నిర్వహణ నోడల్ అధికారి కృష్ణారెడ్డిలకు లావాదేవీల సమాచారం పంపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి లీడ్ బ్యాంకు మేనేజర్ హరీష్, జిల్లాలోని ఇతర బ్యాంకుల ప్రతినిధులు హాజరయ్యారు.

## వైఎస్సార్ టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండ్ల


పొణక దేవసేనమ్మను సన్మానిస్తున్న దృశ్యం

**గూడూరు, మేజర్ న్యూస్...** వైఎస్సార్ టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండ్ల రాజేష్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పొణక దేవసేనమ్మను మర్యాద పూర్వ కంగా కలిశారు. తనకు రాష్ట్ర స్థాయిలో పదవికి ఎ ంపిక చేయడం పై సంతోషం వ్యక్తం చేశారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ దేవసేనమ్మ రాజేష్ కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ దేవసేనమ్మ మాట్లాడుతూ పార్టీలో అందరినీ కలుపుకుపోతూ మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాలిబోయిన రమేష్, నాయకులు చిన్నా, రాఘవరెడ్డి, హరి, రఘు, అజయ్ తదితరులు పాల్గొని అభినందించారు.

### ప్రజాగళం ఏర్పాట్లను పరిశీలించిన అమర్

**పలమనేరు మేజర్న్యూస్** :రేపు పలమనేరులో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరగనున్న ప్రజాగళం కార్యక్రమ ఏర్పాట్లను మాజీ మంత్రి అమరనాథ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఆ మేరకు భహి రంగ సభ జరగనున్న పట్టణంలోని జవిళివీధితో పాటు గంగవరం మండలంలోని హెలిప్యాడ్ స్థలం మరియు చంద్రబాబు కాన్వాయ్ రానున్న ప్రాంతాలను ఆయన స్థానిక టీడీపీ నేతలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా నేతలకు ఆయన పలు సూచనలు చేశారు. అదే విధంగా కార్యక్రమ విజయవంతం కావడానికి సుమారు వందమంది యువతను వాలంటీర్ లుగా ఏ ర్పాటు చేసి వారికి విధులను కేటాయించడంతో పాటు సల హాలు ఇచ్చారు. నాయకులు ఆర్ బి సి కుట్టి, గిరిబా బు, ఖాజా పీర్, నాగరాజు, పెద్ద బ్బ,సుబ్బు, మంజు నాథ్, జనసేన నాయకులు పూలచైతన్య,హరీష్ పాల్గొన్నారు.


పనులను పరిశీలిస్తున్న అమర్ తదితరులు

### ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు

## ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలి : ఏపీడీ శ్రీనివాసులు


అధికారులతో మాట్లాడుతున్న ఏపీడీ శ్రీనివాసులు

**సోమల,మేజర్ న్యూస్ :** మండలంలోని ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు ఉపాధి హామీ పథకం సద్వినియోగం చేసుకోవాలని ఏపీడి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం శ్రీ శక్తి భవన్లో క్షేత్రస్థాయి సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుకున్న లక్ష్యాలను, లేబర్ బడ్జెట్ను మార్చి లోపు పూర్తి చేయాలని, వందరోజుల పని దినాలను జాబ్ కార్డు దారులు సద్వినియోగం చేసుకునేలా క్షేత్రస్థాయి సిబ్బంది వారికి సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. ఏపీవో దినకర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ కోడ్ విధించిన కారణంగా ఉపాధి హామీ సిబ్బంది క్షేత్రస్థాయి సిబ్బంది రాజకీయ నాయకుల వెంట తిరగడం కానీ ప్రచారంలో పాల్గొనడం కానీ బ్యానర్లను పోస్టర్లను బ్యాడ్జీలను ధరించడం గాని చేయరాదని అలా చేస్తే ఎన్నికల కమిషన్కు తెలిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం లేక ఉద్యోగం నుండి తొలగించడం జరుగుతుందని నిబంధనలను అనుసరించి ఉపాధి సిబ్బంది నడుచుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో రిజ్వాన్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

### శ్రీకాళహస్తి నియోజకవర్గం

## అభివృద్ధి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డితోనే సాధ్యం



**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:** శ్రీకాళహస్తి ప్రజల నమ్మకం నువ్వే మదన్న జెండాలు కలవడమే కొందరు అజెండాగా అయితే జనం గుండెల్లో గుడి కట్టుకోవడమే అజెండాగా మార్చుకొని అభివృద్ధి సంక్షేమాన్ని శ్రీకాళహస్తి ప్రజలకు పరిచయం చేసిన మాట తప్పని మడమతిప్పని నాయకుడు. బియ్యపు మధుసూదన రెడ్డి శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు సేవకుడు శ్రీకాళహస్తి నియోజకవర్గానికి ప్రజలకి మదన్న చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు. 7 కోట్ల రూపాయలు నిధులతో తుడా సహకారంతో స్వర్ణముఖి నది కట్ట బాగు చేశారు. మరో 4.50 కోట్ల రూపాయలతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ద్వారా సుందరీకరణ చేస్తారు. స్వర్ణముఖి నది పరిశుభ్రం చేసి నది జలహారతి మొట్టమొదటిసారిగా శ్రీకాళహస్తిలో జరిపారు. కొండచుట్టు 9 కిలోమీటర్లు రోడ్డుకి 14 కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్డు వేశారు. శివం టు శివం రోడ్డు 19. 20 కోట్ల రూపాయలు మంజూరు అయింది భూమి పూజ చేశారు.గత నాలుగు సంవత్సరాలలో శ్రీకాళహస్తి దేవస్థానం అభివృద్ధి పనులకు దాదాపు 90 కోట్లు మంజూరు చేసి అభివృద్ధి చేశారు. శ్రీకాళహస్తి మున్సిపాలిటీని గ్రేట్-1 గా మున్సిపాలిటీగా బియ్యపు మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత ప్రకటించారు, ఎస్ టి పి కి రెండు ఎకరాలు భూమిని కేటాయించి (ఉచితంగా) 30 కోట్ల రూపాయల పనులు జరుగుతున్నాయి. 2.50 కోట్ల రూపాయలతో హిందూ స్మశానికి వాటికను ఫేస్-1 గా నిర్మించారు. తొట్టంబేడు మండలంలో ఎమ్మెల్యే సొంత డబ్బులు నిధులతో 1.00 కోటి రూపాయలతో తెలుగు కాలువ నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 5 చెరువులకు రెండు పంటలకు నీళ్లు ఇప్పించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 75 గ్రామాల సచివాలయాలను 27 కోట్ల రూపాయలతో పూర్తి చేసినారు. శ్రీకాళహస్తి అభివృద్ధి కొనసాగాలంటే మదన్న రావాలి. సంక్షేమం నిలబడాలంటే జగనన్న కావాలి. శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గురించి ప్రతిరోజు మీకు అందిస్తాను. 24 గంటలు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడైన బియ్యపు మధుసూదన్ రెడ్డి అందరివాడు మన అందరి వాడు. ప్రజలు, విజ్ఞులు, మేధావి వర్గాలు, విద్యార్థిని విద్యార్థులు తటస్తులు ఆలోచించి ఫ్యాన్ గుర్తుకు మదన్నకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## స్మార్ట్ సిటీ పనులపై కమిషనర్ సమీక్ష


అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** నగర పరిధిలో తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులుపై మంగళవారం స్మార్ట్ సిటీ, ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో స్మార్ట్ సిటీ ఎండి, కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ సమీక్షించారు. కమిషనర్ మాట్లాడుతూ ట్రిపుల్ సి పనులు చాలా నెమ్మదిగా నడుస్నాయని, పనులు వేగవంతం చేయాలన్నారు. కచ్చపి ఆర్ట్ బ్లాక్ వద్ద ఏర్పాటు చేయబోవు కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. వినాయకసాగర్లో పూర్తి చేయవల్సిన పనులపై సమీక్షిస్తూ పనుల వేగవంతంపై దృష్టి సారించాలని, వినాయకసాగర్ ముందర నిర్మించే షాపు నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. అదే విధంగా మల్టి లెవల్ కార్ పార్కింగ్ పనులు, ఇతర పనుల స్థితి గతులపై చర్చించి పనుల వేగవంతానికి కాంట్రాక్టర్లు పని చేయాలని, నిర్మాణాల పనులపై అధికారులు దృషి సారించాలని తెలిపారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిఈఈ విజయకుమార్ రెడ్డి, ఏయికాం సంస్థ ప్రతినిధి బాలాజీ, స్మార్ట్ సిటీ సిబ్బంది పాల్గొన్నారు.

### ఘనంగా ముగిసిన

## కంప్యూటర్ సైన్స్ నేషనల్ కాన్ఫరెన్స్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:**
జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలోని గత రెండు రోజులుగా కంప్యూటర్ సైన్స్ విభాగ ఆధ్వర్యంలో ట్రెండ్స్ అండ్ టెక్నాలజీస్ రిలేటెడ్ టు సాన్స్క్రిట్ అండ్ కంప్యూటర్ సైన్స్ అనే అంశంపై జరుగుతున్న నేషనల్ కాన్ఫరెన్స్ రమారంజన్ ముఖర్జీ ఆడిటోరియం మంగళవారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతిలోని ఐ.ఐ.టి. ప్రొఫెసర్, విభాగ అధ్యక్షులు డా.బి. వెంకటరమణ విచ్చేసి ప్రస్తుతకాలంలో టెక్నాలజీ ద్వారా భారతీయ జ్ఞాన పరంపర, సంస్కృతం మరియు కంప్యూటర్ సైన్స్కు సంబంధించిన ట్రెండ్స్ టెక్నాలజీస్ అనే అంశాన్ని తెలియజేశారు. డిజిటల్ సంస్కృత లైబ్రరీలు, ఆర్కైవ్స్, సంస్కృతం మరియు కృత్రిమ మేధస్సు, విద్యా ఆవిష్కరణలు, పరిశ్రమ దృక్పథాలు తదితరు అంశాలను వివరించారు. వైస్ ఛాన్సలర్ ప్రొ.జి.యస్.ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ సాంకేతిక పురోగతికి, దృఢమైన భాషానిర్మాణానికి, కంప్యూటర్ సైన్స్ చాలా అవసరమని తద్వార ఆధునిక తరానికి ఆధునిక పద్ధతుల ద్వారా సంస్కృత జ్ఞానాన్ని అందించడం జరుగుతుందని వివరించారు. ఈ కాన్ఫరెన్స్ ద్వారా సంస్కృతం కంప్యూటర్ సైన్స్ మధ్య పరిశోధన చేయడానికి ఉన్న అవకాశాలను ఉన్నాయన్నారు. ఇన్చార్జ్ రిజిస్ట్రార్, కంప్యూటర్ విభాగం ఆచార్యులు ప్రొ.ఆర్.జె.రమాశ్రీ మాట్లాడుతూ సంస్కృత క్షేత్రంలో సాంకేతికను విరివిగా వినియోగించినట్లయితే మరిన్ని అద్భుతమైనటువంటి పనులు మనం చేయగలమన్నారు. ఈ సదస్సుకు కన్వీనర్గా ప్రొ.బి.చంద్రశేఖరం వ్యవహరించగా, అడిషనల్ కన్వీనర్ గా ప్రొ.జి.శ్రీధర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో విభాగంలోని అధ్యాపకులు డా.ఎమ్.మేరీ సుజాత, డా.జి. నాగలక్ష్మి, డా.జి.ప్రసన్న ఇతర విభాగంలోని అధ్యాపకులు, విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్నడా.బి.వెంకటరమణ

# అరణి బుజ్జగింపులు ఆరంభం



**- పొత్తుల ఒడిదుడుకుల్లో మొదటగా కపిల తీర్థం నుండి జీవకోన వరకు ర్యాలీ**
**- పూర్తిస్థాయిలో టిడిపి బిజెపి పార్టీలోని సీనియర్లు ముందుకు రాని వైనం**
**- నేడో రేపో కిరణ్ రాయల్ తో సహా జనసేన సైనికులు కలిసి అవకాశం**
**- రేపటి నుండి డివిజన్లో ఇంటి ప్రచార బాటకు శ్రీకారం...**
**వార్డు కొత్త పాత అధ్యక్షుల నియామకాల్లో ఆరని తల మునకలు**
**- మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మను కూడా కలుపుకొని పోతాం...**
**టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** టిడిపి జనసేన బిజెపి తిరుపతి ఎమ్మెల్యే జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసుల బుజ్జగింపుల పర్వం బుజ్జగింపుల పర్వం ఆరంభం అయింది. మొదటగా ఆయన జనసేన పార్టీలోని క్రింది కేడర్ను కలుపుకుంటూ ముందుకు వెళుతున్నారు. అయితే జనసేన పార్టీలోని సీనియర్లు మాత్రం ఆయనకు సహకరించడం లేదు. సీనియర్లు మాత్రం సాక్షాత్ పవన్ కళ్యాణ్ ఆజ్ఞ ఆదేశాలు ఇస్తే ఆరని శ్రీనివాసులు కు పని చేస్తామని ఖంటాపదంగా చెబుతున్నారు. అయితే ఇప్పటికే ఆ పార్టీలోని జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బోత్ హరిప్రసాద్ ఆరని చుట్టూ తిరుగుతున్నారు. చిన్నచిన్నగా నగర అధ్యక్షుడు రాజారెడ్డి తన గూటిలోకి చేర్చుకున్నాడు. రేపు మా పో తిరుపతి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ కిరణ్ రాయల్ కూడా ఆరని పక్కన చేరే అవకాశం కనిపిస్తుంది. అయితే కిరణ్ రాయల్ సాక్షాత్ పవన్ కళ్యాణ్ ఆజ్ఞ ఆదేశాల మేరకు ఆరని శ్రీనివాసులతో జతకడతాననీ ప్రెస్ మీట్ ద్వారా చెప్పారు. ఇప్పటివరకు జనసేన పార్టీ తిరుపతి నియోజకవర్గంలో 25% ఆరని శ్రీనివాసులు గూటిలోకి వచ్చేశారు. ఇక టిడిపి పార్టీలోని సీనియర్లు తెలుగు తమ్ముళ్లు మహిళా నేతలు కార్యకర్తలు ఎవరు కానీ ఆరని శ్రీనివాసులు దగ్గర ఇప్పటివరకు చేరలేదు. ఒకరు ఇద్దరు క్రింది క్యాడర్ టిడిపి కార్యకర్తలు ఆరని శ్రీనివాసులు చుట్టూ తిరుగుతున్నారు. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ కానీ ఆమె వర్గీయులు గాని జనసేన పార్టీలోకి రాలేదు. ఇక బిజెపి సీనియర్ నాయకులు అసలు ఆరని మాటే పలకలేదు. అయితే ఇప్పటివరకు మూడు పార్టీల నేతలు నేతలు పూర్తిస్థాయిలో ఆరని జతకట్టకపోవడం వెనుక కొన్ని ఆయా పార్టీలోని సీనియర్లు అభ్యంతరాలు పెడుతున్నారు. ఇన్ని సంవత్సరాలు ఆ పార్టీల బలోపేతానికి సైనికుల పనిచేసి అధికార పార్టీ పెట్టిన పోలీస్ కేసులకు భయపడకుండా ముందుకు వెళ్లి ప్రజాసమస్యలపై దృష్టి పెట్టి పార్టీల మనుగడకు కృషి చేశాం అయితే అందరి ఆకాంక్ష మేరకు పొత్తులో టిడిపి జనసేన పార్టీలోని ఎవరికైనా ఒకరికి ఎమ్మెల్యే అభ్యర్థి సీటు వస్తుందని ఎంతో ఆశతో ఎదురు చూశారు. వారి ఆశలు నిరాశలు అయ్యాయి. మరోపక్క బిజెపి సీనియర్లు ఇంతవరకు ఆరని దగ్గరకు దరి చేరలేదు. ఇవన్నీ పక్కన పెడితే ఆరని శ్రీనివాసులు మాత్రం ఆ మూడు పార్టీలో నీ పెద్దలను చిన్నలను తెలుగు తమ్ములను మహిళా నేతలను కార్యకర్తలను ఒక్కొక్కరే నే నిదానంగా కలుపుకొని ముందుకు పోతానని స్పష్టంగా ఆరని శ్రీనివాసులు ప్రెస్ మీట్ పెట్టి చెప్పారు. దీనిలో భాగంగా నేడు కపిల్ తీర్థం నుంచి జీవకోన వరకు ర్యాలీ కార్యక్రమాన్ని మొదటి దపాలు ప్రారంభించారు. రేపు తిరుపతి నియోజకవర్గ పరిధిలోని 50 వార్డులలో ఒక్కొక్క వార్డులో ప్రజా బాట పట్టి ఇంటింటికి ప్రచారాన్ని ముమ్మరం చేయనున్నారు. ఇందుకోసం ఇప్పటికే కొత్త పాత వార్డు అధ్యక్ష కార్యదర్శులతో సమావేశాలు నిర్వహించి ప్రచారాన్ని వేగవంతం చేయనున్నారు. ఆయా వార్డుల్లో అధ్యక్ష కార్యదర్శులు లేని చోట్ల కొత్తవారిని నియమించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. పరోపక్క మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మను కూడా కలుపుకొని ముందుకు పోతామని ఆయన చెబుతున్నారు. అంతేకాకుండా టిడిపి బిజెపి జనసేన పార్టీలోని సీనియర్లను కూడా ప్రతి ఒక్కరిని కలుపుకొని ముందుకు పోతామని చెబుతున్నారు. వీరందరిని కలుపుకొని ముందుకు వెళతారా లేకుంటే అభినయ రెడ్డితో ఒంటరి పోరాటానికి దిగుతారా అనేది కొద్ది రోజుల్లో తేల నుంది. అయితే ఎవరు సహకరించిన సహకరించకపోయినా తిరుపతి నియోజకవర్గ పరిధిలో తన సత్తా ఏమిటో చూపించి 50 డివిజన్లో కొత్తవారిని నియమించి వారి ద్వారా ముమ్మర ప్రచారానికి పోతామని చెప్పడం కొస మెరుపు.

## ఎన్నికల నియమావళి పై హిందూ, ముస్లిం, క్రైస్తవ బోధకులకు అవగాహన తప్పనిసరి



**కోట, మేజర్‌న్యూస్:**
ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, ముఖ్యంగా రాజకీయ పార్టీల నాయకులు, హిందూ ,ముస్లిం, క్రైస్తవ మతాల బోధకులు అవగాహన కలిగి ఉండాలని కోట మండల రిటర్నింగ్ ఆఫీసర్ నాగరాజారావు తెలిపారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో క్రైస్తవ ,హిందూ, ముస్లిం మతాల పూజారులు, పాస్టర్లు, ఇమాములతో ఎన్నికల నియమావళి పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ మండలంలోని దేవాలయాలు, మసీదులు ,చర్చలలో ఎలాంటి రాజకీయ సమావేశాలు, ప్రచారాలు గోడ రాతలు ,బ్యానర్లు,, కరపత్రాలు ,పంపిణీ చేయడం వంటి వాటిని చీఫ్ ఎలక్షన్ కమిషన్ నిషేదించిందని తెలిపారు. అలా చేపట్టిన వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తీసుకోబడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వో నాగరాజారావు, డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున్ రావు, హిందూ, ముస్లిం, క్రైస్తవ, మత పెద్దలు, బోధకులు పాల్గొన్నారు.

## రామ్ చరణ్‌కు ఘన స్వాగతం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**
శ్రీవారి దర్శనానికి విచ్చేసిన ప్రముఖ హీరో రామ్ చరణ్ కు ఘన స్వాగతం లభించింది. ఈ మేరకు మంగళ వారం రాత్రి రేణిగుంట విమానాశ్రయానికి కుటుంబ సభ్యులతో చేరుకున్న రామ్ చరణ్ కు జనసేన పార్టీ పిఎసి సభ్యులు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.

# వైసీపీ డ్రామా కంపెనీ...త్వరలో మూతపడుతుంది

**కుప్పంలోని రాజుపేట వద్ద హంద్రీనీవా బ్రాంచ్ కెనాల్ పరిశీలించిన చంద్రబాబు**

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** ట్యాంకర్‌లో నీళ్లు తెచ్చి పోసి, అక్కడక్కడ నివాసాలలో కట్టలు కట్టి సినిమా సెట్టింగ్ లాగా గేటు పెట్టి జగన్ బటన్ నొక్కి వెళ్లిపోయారు. బటన్ నొక్కినా నీళ్లు రాలేదు. తెచ్చిపోసిన నీళ్లు తెల్లారేసరికి ఇంకిపోయాయి అద్దెకు తెచ్చిన గేట్లను సాయంత్రానికే అధికారులు వచ్చి ఎత్తుకెళ్లారు. ఇలాంటి సెట్టింగుల సీఎం వస్తాడని డైరెక్టర్లు, నిర్మాతలు కూడా అనుకోలేదు అంటూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎద్దేవా చేశారు. వైసిపి ప్రభుత్వం ఫిబ్రవరి 26వ తేదీ ప్రారంభించిన ఈ హంద్రీనీవా రెండు రోజుల్లోనే నీరు ఆగిపోయిందని ఇదే తరహాలో వచ్చే ఎన్నికల్లో అధికారం కోల్పోతాడని ఆయన తెలిపారు. ప్రజలు ఛీ కొడతారన్న ఇంగితజ్ఞానం కూడా లేకుండా నీళ్ల తెచ్చానంటూ డ్రామాలాడారు. ఐదేళ్లుగా నడిపిన వైసీపీ డ్రామా కంపెనీని శాశ్వతంగా మూసేయబోతున్నారు. రోడ్డు మార్గం ద్వారా పర్యటనకు మళ్లీ కుప్పం వస్తానని చెప్తున్నాడు...ఏం మొహం పెట్టుకుని వస్తావు.? నీకు కొన్ని ఓట్లు వేసిన పాపానికి ఇలా చేయడం దుర్మార్గం. జరగని అరాచకం రాష్ట్రంలో ఏమన్నా ఉందా? ఉత్తుత్తి బటన్ నొక్కి నీళ్లు వదిలారు...కనీసం మట్టి పెళ్లలు కూడా తడవలేదు. రాష్ట్రంలో రికార్డులు తారుమారు చేస్తున్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు, సర్టిఫికేట్లపై జగన్ ఫోటో పెట్టుకున్నారు. దేశంలో ఇలాంటి ఉన్నదా అని ఆయన ప్రశ్నించారు. ప్రజాకోర్టులో జగన్ ను శిక్షించాలి. వలంటీర్లు సేకరించిన ప్రజల వ్యక్తిగత సమాచారం వలంటీర్లు, ఐప్యాక్ వద్ద ఉంది..వలంటీర్ల వద్ద ఉన్న ఫోనులు కూడా వెనక్కి తీసుకోవాలి. నేర సామ్రాజ్యానికి విజయసాయిరెడ్డి వరల్డ్ ఫిగర్. తప్పులు చేసి ఎదుటివారిని నిందిస్తున్నారు. ప్రజలు తిరగబాటు చేయనంత వరకూ వీళ్లు అరాచకాలు చేస్తూనే ఉంటారు. రాష్ట్ర బ్రాండ్‌ను దెబ్బతీశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే హంద్రీనీవా పూర్తి చేసి యేడాదిలో నీళ్లు కుప్పంకు నీరు ఇస్తామని కుప్పం ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాజీ ఎమ్మెల్సీ, గోని వారి శ్రీనివాసులు డాక్టర్ సురేష్, మండలాధ్యక్షుడు ఆనంద రెడ్డి మాజీ జడ్పిటిసి మునస్వామి చలపతి, నరసింహులు,నారాయణ చారి, రామ్మూర్తి నందా రెడ్డి, శివ శంకర్ తెలుగు యువత అధ్యక్షులు విశ్వనాథ్ రఫీ గంటప్ప గౌడు మనోహర్ సలాం బాలరాజు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# సోమిరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు



**పెళ్లకూరు మేజర్ న్యూస్** : తెలుగుదేశం పార్టీ పొలిటికల్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి , సర్వేపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ని మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు . అనంతరం శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళీకృష్ణ రెడ్డి , ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు జీలపాటూరు గ్రామపంచాయతీ సర్పంచ్ కందమూడి శివకుమార్ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పేరం రమేష్ నాయుడు , కల్వకోలు మునేష్ పాల్గొన్నారు.

## అచ్చెంనాయుడుకు టిడిపి నేతల జన్మదిన శుభాకాంక్షలు





**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ...తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెంనాయుడు పుట్టినరోజు సందర్భంగా తిరుపతి టిడిపి నేతలు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసిన అచ్చెంనాయుడును తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ, రాష్ట్ర కార్యదర్శి దంపూరి భాస్కర్ యాదవ్, బిజీ కృష్ణ యాదవ్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు, బివి కీర్తి వేరువేరుగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి దుస్సాలువుతో ఘనంగా సత్కరించారు.సత్కరించిన వారిలో తిరుమల టిడిపి కమిటీ అధ్యక్షులు రాజు యాదవ్, కమిటీ నాయకులు ముఖ్య నాయకులు ఉన్నారు.

## విశేష ప్రతిభ కనబరిచిన మదర్ థెరిసా ఎంబీఏ విద్యార్థులు



**గంగవరం, మేజర్‌న్యూస్:** చిత్తూరులోని వేము ఇంజనీరింగ్ కళాశాలలోనూ మరియు తిరుపతిలోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన వివిధ పోటీలలో మదర్ తెరిసా ఎంబీఏ కళాశాల విద్యార్థులు సుమారు 30 మంది పాల్గొనడమే కాక, విశేషమైన ప్రగతిని కనబరిచి మొదటి రెండవ స్థానాలలో నిలిచి అగ్రగామిగా సంచారని కళాశాల కరస్పాండెంట్ డా. ఎమ్ రవీంద్రబాబు తెలిపారు. ఏమో ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన పేపర్ ప్రజెంటేషన్ పార్టీలలో మన కళాశాల ఎంబీఏ విద్యార్థులు ఆర్. వంశీధర్, పి.కల్పన లు మొదటి బహుమతి పొందారు. మార్కెటింగ్ విషయాలపై జరిగిన పోటీలలో పి. బాలాజీ, ఆర్. వంశీధర్, కోటేశ్వరి, మరియు మౌనికలు మొదటి స్థానాల్లోనూ, బిజినెస్ క్విజ్ లో ఏ. భాస్కర్ మరియు ఎన్ వినయ్ లు రెండో స్థానంలోబహుమతులు పొందారు. శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన పేపర్ ప్రజెంటేషన్ పోటీలలో ఆర్ వంశీధర్, పి కల్పనలు మొదట స్థానాల్లోనూ ఎక్కువ టెక్నికల్ క్విజ్ పోటీలలో ఎన్. వినయ్ ఏ.భాస్కర్ లు రెండవ స్థానాల్లోనూ నిలిచి బహుమతుల పొందారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కరస్పాండెంట్ ఎం రవీంద్రబాబు, చైర్మన్ ఎంఆర్ సునీల్, డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ డా. వెంకటరావు, అధ్యాపకులు అభినందించారు.

## ఏపీ హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌కి ఘనస్వాగతం

**రేణిగుంట, మేజర్‌న్యూస్:**
జిల్లాలో రెండురోజుల పర్యటన నిమిత్తం మంగళవారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆం.ప్ర రాష్ట్ర హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ కి ఘనస్వాగతం లభించింది. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీ శ, ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్, చిత్తూరు జిల్లా ప్రిన్సిపల్ జడ్జి భీమ్ రావు, తిరుపతి థర్డ్ ఎడిజె జస్టిస్ ఎం. గుర్నాథ్, తదితర న్యాయమూర్తులు ఆం.ప్ర రాష్ట్ర హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి కి స్వాగతం పలికిన వారిలో వున్నారు.

# డ్రగ్స్ మాఫియా పాపం వైసీపీదే



**గూడూరు రూరల్. మేజర్ న్యూస్**

డ్రగ్స్ మాఫియా పాపం వైసిపి దేనని తెలుగు మహిళలు పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని టీడీపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి హయాంలో పెట్టుబడుల ఆకర్షణ లో మొదటి స్థానంలో ఉన్న ఏ పి ని జగన్ రెడ్డి గంజాయి,డ్రగ్రవాణాలో మొదటి స్థానానికిచేర్చారని,విశాఖను స్టేట్ క్యాపిటల్ గా మారుస్తానని చెప్పి డ్రగ్ క్యాపిటల్ గా మార్చారని మండి పడ్డారు. గతంలో విజయవాడలోని ఆశి ట్రేడర్స్ పేరుతో ముంద్రా పోర్టులో 21 వేల కోట్ల విలువైన హెరాయిన్ దిగుమతి లో కాకినాడ ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి కీలకంగా వ్యవహరించారని ఇప్పుడు ఏకంగా డ్రై ,ఈ సెట్ తో కలిపి 50 వేల కోట్ల విలువైన 25 వేల కిలోల మార్ఫిన్, కొకైన్, హెరాయిన్, యాంఫటేమి న్ , మెస్కిలన్ వంటి భయంకర డ్రగ్స్ ఉన్నాయని సి బి ఐ తన నివేదిక లో పేర్కొందని తెలిపారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ లోనే దొరుకుతున్నాయని , కల్తీ మద్యం మాఫియా తో ఇన్నాళ్ళు ప్రజల ఇళ్లు,ఒళ్ళు జగన్ నాశనం చేశాడని పేర్కొన్నారు. ఇప్పుడు గంజాయి, డ్రగ్స్ తో రాష్ట్రాన్ని డ్రగ్స్ కేపిటల్ గా మారుస్తున్నారని, జగన్ రెడ్డి దోపిడిని యువత ప్రశ్నించకుండా నిలదీయకుండా ఉండటం కోసం మత్తులో దించి గేమింగ్ , క్యాసినో తో యువత భవితను నిర్వీర్యం చేస్తూ తల్లిదండ్రులకు కడుపు కోత మిగులుస్తున్నాడని తెలిపారు. భవిష్యత్తులో దీనికి తగినంత మూల్యం జగన్ రెడ్డి చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.సోషల్ మీడియా లో ఉద్దేశ్యపూర్వకంగా తెలుగు దేశం పార్టీకి ఆపాదించే కుట్ర చేస్తున్నారంటే జగన్ రెడ్డి ప్రభుత్వం ఎంతకైనా దిగజారుతుందనడానికి ఇదొక ఉదాహరణని అన్నారు. డ్రగ్స్ కుంభకోణం వెనుక తాడేపల్లి ప్యాలెస్ హస్తం ఉందని అందుకే వైసిపి నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రాంతీయ పార్టీకి చెందిన ఎం. పి విజయ సాయిరెడ్డి బ్రెజిల్ దేశాధ్యక్షుడికి శుభాకాంక్షలు చెప్పాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. నేడు బ్రెజిల్ నుంచి వచ్చి న డ్రగ్ కంటెనయిర్ తో జగన్ అండ్ కో మోసం బట్టబయలయిందని , దీని మీద సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గుండాల.లీలావతి,పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి,కార్యదర్శి గుండాల.భారతి,శ్రీపతి నరసమ్మ,నియోజకవర్గ అధ్యక్షురాలు తాళ్ళ.సుబ్బమ్మ,పట్టణ అధ్యక్షురాలు గుండాల.శ్రీదేవి, రూరల్ అధ్యక్షురాలు మల్లి.శ్యామల,మాజీ కౌన్సిలర్లు కొడిపర్తి. కల్పన,కస్తూరి.విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 12 మంది వాలంటీర్లు రాజీనామా

**వి.కోట మేజర్ న్యూస్ ...** మండల పరిధిలోని కుంబార్లపల్లి సచివాలయానికి చెందిన 12 మంది వాలంటీర్లు తమ ఉద్యోగాలకు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేసే లక్ష్యంతో వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చారు. కుంబార్లపల్లి సచివాలయ పరిధిలో విధులు నిర్వహిస్తున్న 12 మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా మంగళవారం తమ ఉద్యోగాలకు రాజీనామాలు చేసి రాజీనామా పత్రాలను ఎంపీడీవో గోవర్ధన కు అందజేశారు. దీనిపై స్పందించిన ఎంపీడీవో వాటిని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.